
MPG NEWS

ప్రతి గళం.. ప్రజాపక్షం..

# మన ప్రజాగళం

హైదరాబాద్ సంపుటి : 1 సంచిక 05 శుక్రవారం 27 మార్చి 2026 పేజిలు :08 వెల:రూ.5/-

## శ్రీరామనవమి శుభాకాంక్షలు.



ధర్మం అంటే రాముడు , రాముడు అంటే ధర్మం అలాంటి గొప్ప దేవుడి ఆశీస్సులు మీకు ఉండాలని మనసారా కోరుకుంటున్నాను శ్రీరామనవమి శుభాకాంక్షలు శ్రీరాముడి అనుగ్రహం వలన మీకు అన్ని విజయాలు కలగాలని కోరుకుంటూ.. హ్యాపీ శ్రీరామనవమి! రామనామ స్మరణతో మీ ఇంట్లో సంతోషంతో పాటు శాంతి ఉండాలని కోరుకుంటూ..

శ్రీరామనవమి శుభాకాంక్షలు.

మేనేజింగ్ డైరెక్టర్ మన ప్రజాగళం..

### నేడు సీఎంలతో మోదీ....

# వర్చువల్ మీటింగ్

## - ఇంధన సంక్షోభంపై జాతీయ అత్యవసర ప్రణాళిక!

మన ప్రజాగళం, న్యూఢిల్లీ

నేడు అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులతో ప్రధాని మోదీ అత్యవసర వర్చువల్ సమావేశాన్ని నిర్వహిస్తున్నారు. నేషనల్ ఎమర్జెన్సీ డిమాండ్ రిడక్షన్ ప్లాన్ మోదీ రాష్ట్రాలకు సూచించే అవకాశం ఉంది.



పశ్చిమాసియా లో ఇరాన్, ఇజ్రాయెల్ మరియు అమెరికా మధ్య ఉద్రిక్తతలు పతాక స్థాయికి చేరడంతో భారత ప్రభుత్వం అత్యంత అప్రమత్తమైంది. ఈ సంక్షోభం భారత ఇంధన భద్రతపై , ఆర్థిక వ్యవస్థపై చూపబోయే ప్రభావాన్ని ఎదుర్కోవడానికి ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో వ్యూహాత్మక అడుగులు పడుతున్నాయి.

పశ్చిమాసియాలో ముదురుతున్న యుద్ధ మేఘాలు భారత ఆర్థిక మూలాలను దెబ్బతీసే ప్రమాదం పొంచి ఉంది. ముఖ్యంగా ముడిచమురు సరఫరాకు అత్యంత కీలకమైన స్ట్రెయిట్ ఆఫ్ హార్ముజ్ మార్గం పాక్షికంగా మూతపడటంతో, భారత చమురు దిగుమతులకు ఆటంకం ఏర్పడే అవకాశం కనిపిస్తోంది. ఈ ముప్పును ఎదుర్కోవడానికి ప్రధాని మోదీ ఇప్పటికే కేంద్ర క్యాబినెట్ భద్రతా కమిటీ తో వరుస భేటీలు నిర్వహించారు. ఈ క్రమంలోనే, క్షేత్రస్థాయిలో రాష్ట్రాల సహకారం అత్యవసరమని భావించి, శుక్రవారం అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులతో ప్రధాని మోదీ అత్యవసర వర్చువల్ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా పెట్రోల్ బంకుల వద్ద కనిపిస్తున్న రద్దీ , నో స్టాక్ బోర్డులపై కేంద్రం స్పష్టతనిచ్చింది. దేశంలో దాదాపు 60 రోజులకు సరిపడా ఇంధన నిల్వలు ఉన్నాయని, ప్రజలు సోషల్ మీడియాలో వస్తున్న వదంతులు నమ్మి పానిక్ బయింగ్ చేయవద్దని కేంద్ర పెట్రోలియం శాఖ విజ్ఞప్తి చేసింది. అయితే, యుద్ధం దీర్ఘకాలం కొనసాగితే తలెత్తే ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, రాష్ట్రాల్లోని పౌరసరఫరాల విభాగం అప్రమత్తంగా ఉండాలని, కృత్రిమ కొరత సృష్టించే బ్లాక్ మార్కెట్ ముఠాలపై ఉక్కుపాదం మోపాలని ముఖ్యమంత్రులకు ప్రధాని సూచించనున్నారు. ఈ సమావేశంలో ఇంధన పొదుపు కోసం కేంద్రం ఒక నేషనల్ ఎమర్జెన్సీ డిమాండ్ రిడక్షన్ ప్లాన్ ను

మిగతా 2 లో..

### ఎంఎంటీఎస్ సర్వీసులపై అధికారులకు

# సీఎం రేవంత్ కీలక ఆదేశాలు

మన ప్రజాగళం,హైదరాబాద్



హైదరాబాద్‌లో నిత్యం రాకపోకలు సాగించే ప్రయాణికులకు మెరుగైన రవాణా సేవలను అందించేందుకు ప్రభుత్వం ఎప్పటికప్పుడూ కీలక నిర్ణయాలు తీసుకంటూ ఉంటుంది. తాజాగా ఎంఎంటీఎస్ సర్వీసులపై శానసమండలి హాల్‌లో నిర్వహించిన సమీక్షలో అధికారులకు సీఎం రేవంత్ కీలక ఆదేశాలు జారీ చేశారు. హైదరాబాద్ కోర్ అర్బన్ ఏరియాలో ప్రయాణికుల అవసరాలకు అనుగుణంగా ఎంఎంటీఎస్ సేవలు ఉండేలా చూడాలన్నారు. ఎంఎంటీఎస్ సర్వీసులపై శానసమండలి హాల్‌లో అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి గురువారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా

మిగతా 2 లో..

## మాడిమసై పోయిన 13 మంది బతుకులు..

### మరో ఆరుగురి పరిస్థితి విషమం!



2 లో..

# ఫ్రీ.. ఫ్రీ.. ఫ్రీ..

## ఎన్నికల వేళ ఓటర్లను ప్రసంగం చేసుకునేందుకు
## రాజకీయ పార్టీలు అనేక తాయిలాలు
## ఇంటింటికి రూ.10వేలు, పురుషులకు ఉచిత బస్సు ప్రయాణం..

మన ప్రజాగళం, న్యూఢిల్లీ

ఎన్నికల వేళ ఓటర్లను ప్రసంగం చేసుకునేందుకు రాజకీయ పార్టీలు అనేక తాయిలాలు ప్రకటిస్తూ ఉంటాయి.. అందులోనూ ఉచిత పథకాలకు పుట్టినిల్లు లాంటి తమిళనాడు ఎన్నికలంటే ఉచితాల జోరు మామూలుగా ఉండదు. ఇప్పటికే పదుల సంఖ్యలో ఉచిత పథకాలను అక్కడి ప్రభుత్వాలు గతంలో అమలు



మిగతా 2 లో..

## రాబోయే మూడు రోజులు వర్షాలు

మన ప్రజాగళం,హైదరాబాద్

అటు దక్షిణ కోస్తా ఆంధ్ర ప్రదేశ్‌లో ఈరోజు పొడి వాతావరణం ఏర్పడే అవకాశముందని వాతావరణశాఖ అంచనా వేసింది. ఈదురుగాలులు గంటకు 30-40 కిలోమీటర్లు, గరిష్టముగా 50 కిలోమీటర్లు

మిగతా 2 లో..

## రాజీవ్ ఆరోగ్యశ్రీ పథక పరిమితిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక ప్రకటన..!

మన ప్రజాగళం,హైదరాబాద్

రాజీవ్ ఆరోగ్యశ్రీ పథక పరిమితిని రూ. 5 లక్షల నుంచి రూ. 10 లక్షలకు పెంచుతున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. అలాగే సీపెక్ సర్వే ఆధారంగా గుర్తించిన అన్ని కుటుంబాలకు రూ. 5 లక్షల బీమా వర్తింపజేస్తున్నట్లు గురువారం ప్రకటించారు. తాజా బడ్జెట్‌లో కేవలం ఒక సంక్షేమ పథకం మాత్రమే కాదని, ఒక విప్లవాత్మక సామాజిక భద్రతకు ముందడుగు అని సీఎం స్పష్టం చేశారు.రాజీవ్



మిగతా 2 లో..

### బస్సు ప్రమాదంపై ప్రధాని మోదీ

# తీవ్ర దిగ్భ్రాంతి..

### బాధిత కుటుంబాలకు భరోసా!



కాసేపట్లో గమ్యానికి చేరుకుంటామనేలోపే, అగ్నికీలల రూపంలో కబళించిన మృత్యువుకు 13 మంది ప్రాణాలు కోల్పోయారు. మార్కాపురం జిల్లా రాయవరం దగ్గర ఈ ఘోర దుర్ఘటన ఎన్నో కుటుంబాలను విషాదంలో నింపింది. ప్రైవేట్ ట్రావెల్స్ నిర్లక్ష్యానికి 13మంది ప్రాణాలు కోల్పోయారు. నిద్రలో ఉన్నవాళ్లు నిద్రలో ఉన్నట్టే సజీవ దహనమైపోయారు. ప్రాణాలు కాపాడుకునే ప్రయత్నంలో

మిగతా 2 లో..

## విలేఖరులు కావలెను

విశేష ఆదరణతో దూసుకుపోతున్న

" మన ప్రజాగళం " తెలుగు దినపత్రికలో

పనిచేయుటకు విలేఖరులు కావలెను.

వివిధ మండలాల వారీగా, జిల్లాల వారీగా రిపోర్టర్లు

మరియు ఆర్.సీ.ఇన్‌ఛార్జులు కావలెను.

సంప్రదించవలసిన ఫోన్ నెం.

93908 75876, 91822 18488

### హోర్ముజ్ జలసంధి....

# కింగ్ పిన్ అంతం

## - ఇరాన్ నావికాదళాధిపతి మృతి
## - ఇక నౌకలకు అడ్డే లేదు!



మన ప్రజాగళం, న్యూఢిల్లీ

ఇరాన్ నావికాదళాధిపతి, రియర్ అడ్మిరల్ అలీరెజా తంగ్‌సిరి వైమానిక దాడిలో మరణించారు. ఆయనే హర్మ్యాజ్ జలసంధిని అధీనంలో ఉంచుకున్నారు.

పశ్చిమాసియాలో ముదురుతున్న యుద్ధ మేఘాల మధ్య ఒక సంచలన పరిణామం చోటుచేసుకుంది. ఇరాన్ నావికాదళాధిపతి, రియర్ అడ్మిరల్ అలీరెజా తంగ్‌సిరి వైమానిక దాడిలో మరణించినట్లు తేలింది. ప్రపంచ ఇంధన సరఫరాకు అత్యంత కీలకమైన హార్ముజ్ జలసంధి మూసివేతలో కీలక పాత్ర పోషించిన ఆయనను లక్ష్యంగా చేసుకుని ఇజ్రాయెల్ దళాలు ఈ దాడి చేసినట్లు సమాచారం. యుద్ధం నాలుగో వారానికి చేరుకున్న సమయంలో ఇరాన్ మిలిటరీకి కోలుకోలేని దెబ్బ తగిలింది. ఇరాన్ ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్స్ కార్ప్స్ నావికాదళాధిపతి అలీరెజా తంగ్‌సిరి, దక్షిణ ఇరాన్‌లోని బందర్ అబ్బాస్ నౌకాశ్రయం సమీపంలో జరిగిన వైమానిక దాడిలో మరణించారు. హార్ముజ్ జలసంధిపై పట్టు సాధించి, అంతర్జాతీయ చమురు రవాణాను అడ్డుకోవడంలో తంగ్‌సిరి ప్రధాన వ్యూహకర్తగా ఉండేవారు. ఆయన మరణాన్ని ఇజ్రాయెల్ రక్షణ మంత్రి ఇజ్రాయెల్ కాట్జ్ ధృవీకరిస్తూ, సముద్ర మార్గాలను అడ్డుకునే వారెవరైనా సరే, వారిని వేటాడి మరీ అంతం చేస్తాం అని హెచ్చరించారు. హార్ముజ్ జలసంధి ప్రాముఖ్యత దృష్ట్యా ఈ దాడి అత్యంత కీలకమైనది. ప్రపంచవ్యాప్తంగా వర్తకం అయ్యే ముడిచమురులో సుమారు 20 శాతం ఈ సముద్ర మార్గం గుండానే సాగుతుంది. గత కొన్ని రోజులుగా ఇరాన్ ఈ మార్గాన్ని ఇరాన్ దళాలు వేసి మూసివేయడంతో ప్రపంచవ్యాప్తంగా ఇంధన ధరలు ఆకాశాన్ని తాకాయి. ఈ చోక్ పాయింట్ ను తిరిగి తెరిపించేందుకు అమెరికా-ఇజ్రాయెల్ కూటమి చేస్తున్న ప్రయత్నాల్లో భాగంగానే,

మిగతా 2 లో..

## పరకాల మున్సిపల్ కమిషనర్ చైర్మన్....

# ఇంటిపై చూపిన శ్రద్ధ ప్రజలపై లేదా?



**పరకాల, ప్రజాగళం న్యూస్:** ఈరోజు బిజెపి పరకాల పట్టణ శాఖ అధ్యక్షులు గాజుల నిరంజన్ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్‌కు వినతి పత్రం అందజేశారు. ఇటీవల మున్సిపల్ చైర్మన్ వేల్లంపల్లి రోడ్డులో నిర్మిస్తున్న తన సొంత నివాసానికి సిసి రోడ్డు, డ్రైనేజీ పనులను ఆగమేఘాలపై తన ఇంటి వరకే నిర్మించుకున్నారని నాయకులు ఆరోపించారు. ప్రజలు రోడ్డు, డ్రైనేజీ సమస్యలతో మున్సిపాలిటీ చుట్టూ తిరుగుతున్నా పట్టించుకోని అధికారులు, చైర్మన్ ఇంటి వద్ద మాత్రం యుద్ధ ప్రాతిపదికన పనులు చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అదే శ్రద్ధను పట్టణ ప్రజల సమస్యలపై కూడా చూపాలని బిజెపి డిమాండ్ చేసింది. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శులు R.P. జయంతి లాల్, దేవునూరి మేఘనాథ్, మాజీ చైర్మన్ వార్త రాజభద్రయ్య, నాయకులు భిక్షపతి, నరేష్, తిరుపతి, గణేష్, ఆంజనేయులు, రాజిరెడ్డి, సదారాణి, సంగీత తదితరులు పాల్గొన్నారు.

# మాడిమసై పోయిన 13 మంది బతుకులు..

(మొదటి పేజీ తరువాయి..)

తెల్లవారుతున్న వేళ, బతుకులు తెల్లారిపోయాయి. గమ్యస్థానాన్ని కాసేపట్లో చేరుకుంటామనేలోపే, మృత్యువు అగ్నికీలల రూపంలో కబళించింది. మార్కాపురం జిల్లాలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో హృదయ విదారక దృశ్యాలు కనిపిస్తున్నాయి. ప్రయాణికుల ప్రాణాలు తీసేసింది మరో ట్రావెల్స్ బస్సు. డ్రైవర్ నిర్లక్ష్యానికి 13మంది ప్రాణాలు కోల్పోయారు.తెల్లవారుతున్న వేళ, బతుకులు తెల్లారిపోయాయి. గమ్యస్థానాన్ని కాసేపట్లో చేరుకుంటామనేలోపే, మృత్యువు అగ్నికీలల రూపంలో కబళించింది. మార్కాపురం జిల్లాలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో హృదయ విదారక దృశ్యాలు కనిపిస్తున్నాయి. ప్రయాణికుల ప్రాణాలు తీసేసింది మరో ట్రావెల్స్ బస్సు. డ్రైవర్ నిర్లక్ష్యానికి 13మంది ప్రాణాలు కోల్పోయారు. నిద్రలో ఉన్నవాళ్లు నిద్రలో ఉన్నట్టే సజీవ దహనమైపోయారు. ప్రాణాలు కాపాడుకునే ప్రయత్నంలో మరికొందరు బస్సు అద్దాల మధ్య ఇరుక్కుని తగలబడిపోయారు. మార్కాపురం జిల్లా రాయవరం దగ్గర ఈ ఘోర విషాదం జరిగింది.మార్కాపురం జిల్లా రాయవరం దగ్గర సీటర్ కమ్ స్లీపర్ నాన్ ఎసీ బస్సు టిప్పర్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బస్సు పూర్తిగా దగ్ధం కావడంతో 13 మంది సజీవదహనమయ్యారు. మృతుల్లో మహిళలు, చిన్నారులు కూడా ఉన్నారు. కొందరు బస్సులోనే సజీవదహనమైపోగా.. మరికొందరు ప్రాణాలు కాపాడుకునే క్రమంలో బస్సు అద్దాల మధ్య ఇరుక్కుని మంటల్లో కాలిపోయారు. ప్రమాద సమయంలో బస్సులో 41 మంది ప్రయాణికులు ఉన్నట్టు తెలుస్తోంది. ప్రస్తుతం 26మందిని మార్కాపురం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. వీళ్లలో ఏడుగురి పరిస్థితి విషమంగా ఉంది. హరికృష్ణ ట్రావెల్స్ బస్సు.. జగిత్యాల నుంచి నెల్లూరు జిల్లా కలిగిరి వెళ్లుండగా ఈ ప్రమాదం జరిగింది. పలకల క్వారీ దగ్గర ఎదురుగా వస్తోన్న టిప్పర్‌ను ఢీకొట్టింది ట్రావెల్స్ బస్సు. బస్సు ఢీకొట్టడంతో టిప్పర్ డీజిల్ ట్యాంక్ నుంచి మంటలు చెలరేగి కొన్ని క్షణాల్లోనే తగలబడిపోయింది. బస్సు అద్దాలు పగలగొట్టి బయటపడేలోపే పొగతో ఉక్కిరిబిక్కిరి చేసింది. బస్సు నుంచి దిగడానికి వీల్లేకుండా అగ్నికీలలు వ్యాపించాయి. ప్రయాణికులంతా నెల్లూరు, మార్కాపురం జిల్లా వాసులుగా గుర్తించారు. బస్సు ప్రమాదంలో గాయపడ్డవారిని మార్కాపురం ఏరియా అస్పత్రికి తరలించారు. ఆస్పత్రిలో 26మందికి ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నట్లు డాక్టర్లు చెప్పారు. వీరిలో ఏడుగురి పరిస్థితి విషమంగా ఉన్నట్టు వెల్లడించారు.

మార్కాపురం బస్సు ప్రమాద ఘటనపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ప్రమాద ఘటనలో పలువురు మంది మృతి, కొందరికి తీవ్ర గాయాలపాలవడంపై సీఎం విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ముఖ్యమంత్రి సానుభూతి తెలిపారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని సీఎం ఆకాంక్షించారు. బస్సు నిర్మల్ నుంచి నెల్లూరు వైపు వెళుతున్న నేపథ్యంలో బస్సు ప్రమాదంలో మృతిచెందిన వారు.. గాయపడిన వారి వివరాలు తెలుసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావును ముఖ్యమంత్రి ఆదేశించారు. ఏపీ అధికారులతో మాట్లాడి పూర్తి వివరాలు సేకరించాలని సూచించారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం సహాయం అందేలా చూడాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో సీఎస్ రామకృష్ణారావు ఏపీ సీఎస్‌తో మాట్లాడారు.ప్రమాదంలో బస్సు పూర్తిగా దగ్ధమైందని మార్కాపురం జ× సుబ్బారావు తెలిపారు. -ఇప్పటివరకు 12మందికి పైగా మరణించారన్నారు. ట్రావెల్స్ బస్సు డ్రైవర్ తీవ్రంగా గాయపడ్డినట్టు జ× సుబ్బారావు చెప్పారు. క్షతగాత్రులతో మార్కాపురం ++ఎలో హృదయ విదారక దృశ్యాలు కనిపిస్తున్నాయి. ప్రమాదానికి గురైన బస్సులో ప్రయాణించి, గాయపడిన మనోహర్ విలపిస్తుండటం కలచివేస్తోంది. ఈ ప్రమాదంలో మనోహర్ తల్లి చనిపోవడం మరో విషాదం. మార్కాపురం ఆస్పత్రిలో చికత్స పొందుతున్న బాధితులను ఎమ్మెల్యే పరామర్శించారు. దగ్గరుండి చికత్స అందిస్తున్న తీరును పరిశీలిస్తున్నారు. కొందరి పరిస్థితి విషమంగా ఉందని, వాళ్లను ఒంగోలు తరలించే ఆలోచన చేస్తున్నట్టు మీూ కందుల నారాయణరెడ్డి చెప్పారు.

మార్కాపురం జిల్లాలో రోడ్డు ప్రమాదంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బస్సులోని ప్రయాణికులు సజీవదహనం కావడంపై చంద్రబాబు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదంపై అధికారులతో మాట్లాడారు. ప్రమాదంలో గాయపడినవారిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నామని సీఎంకు అధికారులు వివరించారు. మృతుల సంఖ్యపెరిగే అవకాశం ఉందన్న సమాచారంపై జవీ ఆందోళన చెందారు. బాధితులకు మెరుగైన వైద్యం అందేలా చూడాలని అధికారులకు సూచించారు. ప్రమాదానికి గల కారణాలపై సమగ్ర దర్యాప్తు జరిపి నివేదిక సమర్పించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

# బస్సు ప్రమాదంపై ప్రధాని మోదీ తీవ్ర దిగ్భ్రాంతి..

(మొదటి పేజీ తరువాయి..)

మరికొందరు బస్సు అద్దాల మధ్య ఇరుక్కుని తగలబడిపోయారు.కాసేపట్లో గమ్యానికి చేరుకుంటామనేలోపే, అగ్నికీలల రూపంలో కబళించిన మృత్యువుకు 13 మంది ప్రాణాలు కోల్పోయారు. మార్కాపురం జిల్లా రాయవరం దగ్గర ఈ ఘోర దుర్ఘటన ఎన్నో కుటుంబాలను విషాదంలో నింపింది. ప్రైవేట్ ట్రావెల్స్ నిర్లక్ష్యానికి 13మంది ప్రాణాలు కోల్పోయారు. నిద్రలో ఉన్నవాళ్లు నిద్రలో ఉన్నట్టే సజీవ దహనమైపోయారు. ప్రాణాలు కాపాడుకునే ప్రయత్నంలో మరికొందరు బస్సు అద్దాల మధ్య ఇరుక్కుని తగలబడిపోయారు.మార్కాపురం బస్సు ప్రమాదంలో 13 మంది సజీవ దహనమయ్యారని పోలీసులు తెలిపారు. మరో 28 మంది గాయపడ్డారు. క్షతగాత్రుల్లో 13 మంది పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. చాలామందికి 40 శాతం వరకు కాలిన గాయాలతో చికిత్స పొందుతున్నారు. కొందరికి విరిగిపోయిన కాళ్లూ చేతులు.. మరికొందరికి తలకు గాయాలయ్యాయి. తీవ్రంగా గాయపడ్డ 13 మందిని ఒంగోలు రిమ్స్‌కి తరలించినట్లు అధికారులు తెలిపారు.మార్కాపురం బస్సు ప్రమాదంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు సంతాపం తెలిపిన ప్రధాని మోదీ, గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. గాయపడ్డ వారికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. చనిపోయినవారి కుటుంబాలకు రూ.2 లక్షల ఎక్స్‌గ్రేషియా, క్షతగాత్రులకు రూ.50వేల పరిహారం ప్రకటించారు ప్రధాని మోదీ.

ఇదిలావుంటే, మార్కాపురం జిల్లా రాయవరం దగ్గర టిప్పర్‌ను ఢీకొట్టింది సీటర్ కమ్ స్లీపర్ నాన్ ఎసీ బస్సు హరికృష్ణ ట్రావెల్స్ బస్సుగా పోలీసులు గుర్తించారు. జగిత్యాల నుంచి నెల్లూరు జిల్లా కలిగిరి వెళ్లుండగా ఈ ప్రమాదం జరిగింది. పలకల క్వారీ దగ్గర ఎదురుగా వస్తోన్న టిప్పర్‌ను ట్రావెల్స్ బస్సు వేగంగా, బలంగా ఢీకొట్టింది. బస్సు ఢీకొట్టడంతో టిప్పర్ డీజిల్ ట్యాంక్ నుంచి మంటలు చెలరేగి కొన్ని క్షణాల్లోనే తగలబడిపోయింది. ఈ ప్రమాదంలో బస్సు పూర్తిగా దగ్ధం కావడంతో 13 మంది సజీవదహనమయ్యారు. మృతుల్లో మహిళలు, చిన్నారులు కూడా ఉన్నారు. కొందరు బస్సులోనే సజీవదహనమైపోగా.. మరికొందరు ప్రాణాలు కాపాడుకునే క్రమంలో బస్సు అద్దాల మధ్య ఇరుక్కుని మంటల్లో కాలిపోయారు. ప్రయాణికులంతా నెల్లూరు, మార్కాపురం జిల్లా వాసులుగా పోలీసులు గుర్తించారు.ఇదిలావుంటే, ప్రమాదస్థలి భయానకంగా మారింది. దీంతో బస్సు ప్రమాద బాధిత కుటుంబాల పరిస్థితి దయనీయంగా ఉంది. గుర్తించలేని స్థితిలో బస్సు ప్రమాద మృతులు ఉన్నారు. పూర్తిగా కాలిపోయి మాంసపు ముద్దలుగా మారిన డెడ్‌బాడీస్‌ను సేకరించి తరలిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ప్రస్తుతం మార్కాపురం ప్రభుత్వాస్పత్రికి మృతదేహాలను తరలించారు. ఐచీూ ఆధారంగా మృతులను గుర్తించేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నారు. అయితే మృతులు, క్షతగాత్రులందరూ 30 ఏళ్ల లోపు వాళ్లే కావడం విశేషం. మరోవైపు, తమ వాళ్ల పరిస్థితి ఎలా ఉందో తెలియక మార్కాపురం ప్రభుత్వాస్పత్రిలో పడిగాపులు పడుతున్నారు కుటుంబసభ్యులు.బస్సులో కనిగిరి నియోజకవర్గానికి చెందినవాళ్లు 25మంది వరకు ఉన్నట్టు తెలిసిందని మీూ ఉగ్రనరసింహారెడ్డి అన్నారు. 20మంది ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారని.. మిగతావాళ్లు చనిపోయినట్టు తెలుస్తోందన్నారు. బస్సు ప్రమాదంలో ఉదయగిరి నియోజకవర్గానికి చెందిన వాళ్లు 10మంది వరకు ఉన్నారన్నారు మీూ కాకర్ల సురేష్. ప్రస్తుతం వాళ్ల కండీషన్ ఎలా ఉందో ఆరా తీస్తున్నట్టు చెప్పుకొచ్చారు.

# హోర్ముజ్ జలసంధి.... కింగ్ పిన్ అంతం

(మొదటి పేజీ తరువాయి..)



దానికి బాధ్యుడైన తంగ్‌సిరిని అంతం చేసినట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ దాడిలో ఆయనతో పాటు మరికొందరు ఉన్నత స్థాయి నావికాదళ అధికారులు కూడా ప్రాణాలు కోల్పోయినట్లు సమాచారం.అలీరెజా తంగ్‌సిరి మరణం ఇరాన్ సైనిక సామర్థ్యాన్ని తీవ్రంగా ప్రభావితం చేయనుంది. 2018 నుండి నావికాదళాధిపతిగా ఉన్న ఆయన, పర్షియన్ గల్ఫ్ ప్రాంతంలో అమెరికా నౌకలను సవాలు చేస్తూ దూకుడుగా వ్యవహరించేవారు. గత వారమే ఆయన అమెరికా చమురు కేంద్రాలపై దాడులు చేస్తామని హెచ్చరించారు. ఇప్పటికే ఇరాన్ సుప్రీం లీడర్ అలీ ఖమేనీ, సెక్యూరిటీ చీఫ్ అలీ లారిజానీ వంటి అగ్రనేతలు దాడుల్లో మరణించిన సమయంలో, ఇప్పుడు నావికాదళాధిపతి కూడా తప్పుకోవడం ఇరాన్ నాయకత్వంలో పెద్ద శూన్యాన్ని సృష్టించింది. ఈ పరిణామం పశ్చిమాసియాలో యుద్ధాన్ని మరింత తీవ్రతరం చేసే అవకాశం ఉంది. తన కమాండర్ మృతికి ప్రతీకారంగా ఇరాన్ మరిన్ని క్షిపణి దాడులకు దిగే ప్రమాదం ఉందని ఇజ్రాయెల్ అప్రమత్తమైంది. మరోవైపు, అమెరికా తన రక్షణ దళాలను ఈ ప్రాంతంలో మరింతగా మోహరిస్తోంది. హోర్ముజ్ జలసంధిని తిరిగి సాధారణ స్థితికి తీసుకురావడమే లక్ష్యంగా మిత్రదేశాలు పావులు కదుపుతున్నాయి. ఈ అసమ్మతి పోరు వల్ల అంతర్జాతీయంగా ఇంధన సంక్షోభం తలెత్తకుండా భారత్ వంటి దేశాలు కూడా ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషిస్తున్నాయి.

# నేడు సీఎంలతో మోదీ.... వర్చువల్ మీటింగ్

(మొదటి పేజీ తరువాయి..)

ప్రతిపాదించనుంది. ఇందులో భాగంగా.. వీలైనంత వరకు వర్క్ ఫ్రమ్ హోమ్ ప్రోత్సహించడం, నగరాల్లో వాహనాల రాకపోకలపై ఆడ్-ఈవెన్ పద్ధతిని అమలు చేయడం, ప్రజారవాణా వ్యవస్థను గరిష్టంగా వినియోగించుకోవడం వంటి అంశాలపై రాష్ట్రాల అభిప్రాయాలను తీసుకోనున్నారు. రవాణా రంగంపై భారం పడకుండా ఉండటానికి డీజిల్ వినియోగాన్ని క్రమబద్ధీకరించడం , వ్యవసాయ అవసరాలకు ఇంధనం లోటు లేకుండా చూడటం ఈ భేటీ ప్రధాన ఎజెండా. ఆర్థికంగా చూస్తే, యుద్ధం వల్ల పెరుగుతున్న వార్ ప్రీమియం కారణంగా ముడిచమురు ధరలు భారీగా పెరిగే అవకాశం ఉంది. ఇది నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలకు దారితీస్తుంది. దీనిని అరికట్టడానికి రాష్ట్రాలు తమ పరిధిలోని వ్యాట్ పన్నుల విషయంలో అనుసరించాల్సిన విధానాలపై చర్చించనున్నారు. అలాగే, ఎరువులు, ఫార్మా రంగానికి అవసరమైన ముడి పదార్థాల దిగుమతులకు అంతరాయం కలగకుండా రష్యా, పశ్చిమ ఆఫ్రికా వంటి ప్రత్యామ్నాయ దేశాల నుండి దిగుమతులను వేగవంతం చేసేలా కేంద్రం ప్రణాళికలు సిద్ధం చేసింది. పశ్చిమాసియాలో చిక్కుకున్న సుమారు కోటి మంది భారతీయుల భద్రత కేంద్రానికి అతిపెద్ద సవాలుగా మారింది. యుద్ధం తీవ్రమైతే వారిని సురక్షితంగా వెనక్కి తీసుకురావడానికి అయ్యే ఖర్చు, వారు తిరిగి వచ్చాక రాష్ట్రాల్లో కల్పించాల్సిన ఉపాధి అవకాశాలపై కూడా ప్రధాని ముఖ్యమంత్రులతో చర్చించనున్నారు. గల్ఫ్ దేశాల నుండి వచ్చే రెమిటెన్స్ తగ్గితే దేశ కరెన్సీ విలువ పడిపోయే ప్రమాదం ఉన్నందున, రాష్ట్ర ప్రభుత్వాలు తమ ఆర్థిక స్థితిగతులను ఎలా సమన్వయం చేసుకోవాలో ఈ సమావేశం దిశానిర్దేశం చేయనుంది. మొత్తానికి, ఈ వర్చువల్ భేటీ భారత ఇంధన మరియు ఆర్థిక భద్రతకు ఒక రక్షణ కవచంలా మారనుందని భావిస్తున్నారు.

# ఫ్రీ.. ఫ్రీ.. ఫ్రీ..

(మొదటి పేజీ తరువాయి..)

చేసే ప్రస్తుత ప్రభుత్వం కూడా అమలు చేస్తూ ఉంది.

ఫ్రీ.. ఫ్రీ.. ఫ్రీ.. ఇంటింటికి రూ.10వేలు, పురుషులకు ఉచిత బస్సు ప్రయాణం.. మామూలు స్కెచ్ కాదుగా..

ఎన్నికల వేళ ఓటర్లను ప్రసంగం చేసుకునేందుకు రాజకీయ పార్టీలు అనేక తాయిలాలు ప్రకటిస్తూ ఉంటాయి.. అందులోనూ ఉచిత పథకాలకు పుట్టినిల్లు లాంటి తమిళనాడు ఎన్నికలంటే ఉచితాల జోరు మామూలుగా ఉండదు. ఇప్పటికే పదుల సంఖ్యలో ఉచిత పథకాలను అక్కడి ప్రభుత్వాలు గతంలో అమలు చేసే ప్రస్తుత ప్రభుత్వం కూడా అమలు చేస్తూ ఉంది. 2026 అసెంబ్లీ ఎన్నికలకు షెడ్యూల్ విడుదల కావడంతో రాజకీయ పార్టీలు పొత్తుల ఏర్పాటు అంశం పూర్తి కాగానే ఓటర్లను ఆకట్టుకునేందుకు ఉచిత వరాల జల్లులు కురిపిస్తున్నాయి.. అందులో ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న అన్నాడిఎంకె బీజేపీతో కలిసి కూటమిగా ఏర్పాటై ఎలాగైనా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని గట్టిగా ప్రయత్నాలు చేస్తోంది. దీంతో ఓటర్లను ఆకట్టుకునేందుకు ఉచిత పథకాలను ప్రకటిస్తోంది. ఇప్పటికే అన్నాడీఎంకే చీఫ్ ఎడపాడి పళని స్వామి డీఎంకే అమలు చేస్తున్న పలు పథకాలకు కొనసాగింపుగా హామీలను ప్రకటించారు. డిఎంకె ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తుండగా.. అన్నా డీఎంకే అధికారంలోకి వస్తే పురుషులకు కూడా ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తామని హామీ ఇచ్చారు. డీఎంకె ప్రభుత్వం 1200 వృద్ధులకు ఇస్తున్న పెన్షన్ రెండు వేలకు పెంచుతామని అన్నా డిఎంకె హామీ ఇచ్చింది. వేయి రూపాయలుగా ఉన్న మహిళలకు ఇచ్చే ఆర్థిక సహాయాన్ని 2000 చేస్తామని మేనిఫెస్టోలో చేర్చింది. అలాగే.. ఇంటింటికి రూ.10వేలు ఇస్తామని పేర్కొంది.తాజాగా అన్నాడీఎంకే మ్యానిఫెస్టోలో మరికొన్ని ఉచితాలను ప్రకటించింది. రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికీ రిఫ్రిజిరేటర్ ఉచితంగా అందిస్తామని అన్నా డీఎంకే చీఫ్ పళనిస్వామి చెప్పారు. మహిళలు స్కూటీ కొనుగోలు కోసం 25 వేలు సాయం అందిస్తామని చెప్పారు. సొంతిల్లు లేని పేదలకు అమ్మ ఇంటి నిర్మించి ఇవ్వడం కూడా అన్నా డీఎంకే మ్యానిఫెస్టోలో ఉంది.ఉచిత రేషన్ బియ్యంతో పాటు, కిలో నూనె, కిలో కందిపప్పు ఉచితంగా ఇవ్వనున్నట్లు చెప్పారు. అయితే అన్నా డీఎంకే మానిఫెస్టో ఇంతటితో పూర్తి కాలేదట.. మరిన్ని ఉచితాలను త్వరలోనే ప్రకటించనున్నట్లు అన్నా డీఎంకే ముఖ్యనేతలు చెబుతున్నారు. ఇంకా డీఎంకే పూర్తి స్థాయి మానిఫెస్టో ప్రకటించలేదు.. విజయ్ స్థాపించిన టీవీకే పార్టీ మేనిఫెస్టో కూడా రావాల్సి ఉంది. ఇవన్నీ వచ్చాక అందులో ఎలాంటి ఉచితాలు ఉంటాయి.. ఆ ఉచితలను చూసి అన్నాడీఎంకే ఇంకా ఎలాంటి యాడ్ ఆన్ పథకాలను ప్రకటిస్తుందో చూడాల్సి ఉంది.

# రాజీవ్ ఆరోగ్యశ్రీ పథక పరిమితిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక ప్రకటన..!

(మొదటి పేజీ తరువాయి..)

ఆరోగ్యశ్రీ పథక పరిమితిని రూ. 5 లక్షల నుంచి రూ. 10 లక్షలకు పెంచుతున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. అలాగే సీపెక్ సర్వే ఆధారంగా గుర్తించిన అన్ని కుటుంబాలకు రూ. 5 లక్షల బీమా వర్తింపజేస్తున్నట్లు గురువారం (మార్చి 26) ప్రకటించారు. తాజా బడ్జెట్‌లో కేవలం ఒక సంక్షేమ పథకం మాత్రమే కాదని, ఒక విప్లవాత్మక సామాజిక భద్రతకు ముందడుగు అని సీఎం స్పష్టం చేశారు. దేశంలో ఎక్కడా లేని విధంగా 1.15 కోట్ల కుటుంబాలకు జీవిత బీమా కల్పించాలనే లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు.

రాజీవ్ ఆరోగ్యశ్రీ బకాయిలు కొత్తవి కాదని, గత ప్రభుత్వం నుంచి వచ్చాయని సీఎం తెలిపారు. ప్రతి నెల సగటున 89 కోట్ల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. ఇందులో ప్రభుత్వ ఆస్పత్రులకు రూ.240.11 కోట్లు ప్రైవేటు ఆస్పత్రులకు రూ.360.16 కోట్ల బకాయిలు ఉన్నాయని వివరించారు. ఇప్పటివరకు రూ.2408.51 కోట్లు తమ ప్రభుత్వం చెల్లించిందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఇందులో ప్రభుత్వ ఆస్పత్రులకు రూ.927 కోట్లు చెల్లించామని, ప్రైవేటు ఆస్పత్రులకు రూ.1,480 కోట్లు చెల్లించినట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.గతంలో సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల విషయంలో అవినీతికి పాల్పడ్డారని ముఖ్యమంత్రి ఆరోపించారు. వాటన్నింటి సమగ్ర విచారణ చేపట్టి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోబోతున్నట్లు సీఎం తెలిపారు. ఇక ప్రజా ప్రభుత్వం వచ్చాక రూ.2046 కోట్ల విలువైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ చేశామన్నారు. 27 నెలల్లో పేదల వైద్యం కోసం రూ.4,500 కోట్లు ఖర్చు చేసినట్లు సీఎం తెలిపారు. అదేవిధంగా టీచింగ్ కాలేజీలకు రోగులు వెళ్లడం లేదని , వాటి పర్యవేక్షణ బాధ్యతలను గ్రూప్ 1 అధికారులకు అప్పగించనున్నట్లు సీఎం వెల్లడించారు. ముఖ్యంగా ప్రతి ఒక్కరికి సంపూర్ణ వైద్యం అందించాలన్న సంకల్పంతో రాజీవ్ ఆరోగ్యశ్రీని రూ.10 లక్షలకు పెంచామని సీఎం తెలిపారు. విదేశాల్లో నిపుణులైన వైద్యుల సేవలను ఉపయోగించుకోవాలని అన్నారు. అలాగే, టీచింగ్ కాలేజీల నిర్వహణ ప్రతి కుటుంబానికి జీవిత బీమా అందించేందుకు కొత్త పథకం తీసుకువచ్చామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు.

# ఎంఎంటీఎస్ సర్వీసులపై అధికారులకు సీఎం రేవంత్ కీలక ఆదేశాలు

(మొదటి పేజీ తరువాయి..)

అధికారులకు ఆయన కీలక ఆదేశాలు జారీ చేశారు. హైదరాబాద్ కోర్ అర్బన్ ఏరియాలో ప్రయాణికుల అవసరాలకు అనుగుణంగా ఎంఎంటీఎస్ సర్వీసులు ఉండాలని ఆయన సూచించారు. ఎంఎంటీఎస్‌లో ప్రయాణికుల తగ్గుముఖంపై ముఖ్యమంత్రి ఆరా తీశారు. కార్యాలయాల సమయాల్లో ఎంఎంటీఎస్‌ల సంఖ్య పెంచడంతో పాటు క్రమం తప్పకుండా సమయ పాలన పాటిస్తూ సర్వీసులు నడపాలని సీఎం ఆదేశించారు.ఎంఎంటీఎస్ స్టేషన్ల వద్దకు ఆర్టీసీ బస్సులు వెళ్లేందుకు అవకాశం లేకపోవడం, స్టేషన్లు లోపలికి ఉన్నందున అక్కడకు రాకపోకలు సాగించేందుకు వీలుగా మినీ బస్సులు నడిపే అంశాన్ని పరిశీలించాలని సీఎం ఆదేశించారు. ఎంఎంటీఎస్ స్టేషన్లలో ప్రయాణికులకు అవసరమైన అన్ని వసతులు ఏర్పాటు చేయాలని సీఎం ఆదేశించారు. మెరుగైన వసతులు ఉన్నప్పుడే ప్రయాణికులు ఎంఎంటీఎస్ వైపు మొగ్గు చూపుతారని సీఎం తెలిపారు.స్వీయ ఆదాయ వనరులు పెంచుకునేందుకు ప్రయత్నించాలని అధికారులకు సీఎం సూచించారు. లాస్ట్ మైల్ కనెక్టివిటీ పెంపుతో పాటు ప్రయాణికుల సంఖ్య పెరుగుతుందని, వసతులు మెరుగుకు ఉన్న అవకాశాలపై అధ్యయనం చేసి నివేదిక సమర్పించాలని అధికారులను సీఎం ఆదేశించారు.సమీక్షలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు, ఎంఏయూడీ స్పెషల్ సెక్రటరీ జయేష్ రంజన్, ఆర్ అండ్ బీ వికాస్ రాజ్, సీఎం స్పెషల్ సెక్రటరీ అజిత్ రెడ్డి, సీఎం కార్యదర్శి మాణిక్‌రాజ్, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి.కర్ణన్, హెచ్‌యూఎంటీఏ ఎండీ జీవన్ బాబు, దక్షిణ మధ్య రైల్వే డీసీఎం చరణ్ నాయక్ పాల్గొన్నారు.

# రాబోయే మూడు రోజులు వర్షాలు

(మొదటి పేజీ తరువాయి..)

వేగముతో వీస్తాయని హెచ్చరించింది. ఉరుములతో కూడిన మెరుపులు ఒకటి లేదా రెండుచోట్ల సంభవించే అవకాశముంది. రేపు, ఎల్లుండి తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షం లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు ఒకటి లేదా రెండు చోట్ల సంభవించే అవకాశముంది. ఈదురు గాలులు గంటకు 30-40 కిలోమీటర్లు వేగంతో వీస్తాయని తెలిపింది. అటు రాయలసీమలో ఈరోజు పొడి వాతావరణం ఏర్పడే అవకాశముంది. ఈదురుగాలులు గంటకు 30-40 కిలోమీటర్ల వేగంతో వీస్తాయని తెలిపింది. రేపు, ఎల్లుండి మోస్తరు వానలు పడతాయని స్పష్టం చేసింది. అటు ఏపీలో పలు ప్రాంతాల్లో రాగల 2 రోజుల్లో గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదులో గణనీయమైన మార్పు లేదని, ఆ తరువాత 3 రోజుల్లో 2 3 డిగ్రీల సెంటిగ్రేడ్ క్రమంగా పెరిగే అవకాశముందని అంచనా వేసింది.

తెలంగాణకు ఎల్లో అలర్ట్ జారీ

అటు తెలంగాణలో మరో నాలుగు రోజుల పాటు వర్షాలు పడతాయని హైదరాబాద్ వాతావరణశాఖ స్పష్టం చేసింది. పలు జిల్లాల్లో వడగండ్ల వానలు పడతాయని, హైదరాబాద్‌లోనూ వర్షాలు కురుస్తాయంది. ఈ మేరకు పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. మేడ్చల్, రంగారెడ్డి, మెదక్, మహబూబ్ నగర్, వికారాబాద్, నాగర్ కర్నూల్, జగిత్యాల, నిజామాబాద్, నిర్మల్, ఆదిలాబాద్, కామారెడ్డి జిల్లాలకు వర్షసూచన జారీ చేసింది. వర్షాల క్రమంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపింది. పలు ప్రాంతాల్లో పిడుగులు పడతాయని, అప్రమత్తంగా ఉండాలని తెలిపింది.

## అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో

# నిరుపేద కుటుంబాలకు టమాటా పంపిణీ



**మన ప్రజాగళం, జనగామ**

జనగామ జిల్లా నర్మెట్ట మండలానికి చెందిన రైతు బి శ్రీధర్ టమాట ను తీసుకొని జనగామకు వస్తే గిట్టుబాటు రాక నేలపాలు చేద్దామనుకున్నారు ఈ విషయం తెలుసుకున్న జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మంతెన మణికుమార్ రైతుకు టమాట రెండు క్వింటాళ్ల గిట్టబాటు ధర డబ్బులను రైతుకు ఇచ్చి ఆ టమాటాలను జనగామ పట్టణంలోని గుడిసేవాసులకు నిరుపేద కుటుంబాలకు టమాటాలను పంచడం జరిగింది ఈ సందర్భంగా జనగామ అమ్మ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్ ప్రధాన కార్యదర్శి వంగ భీమ్ రాజ్ మాట్లాడుతూ రైతులకు గిట్టుబాటు ధర కల్పించేలా ప్రభుత్వం మరియు వర్తక వ్యాపారులు రైతులను ఆదుకోవాలని ధర వచ్చేలా ప్రజలు ప్రభుత్వం వ్యాపారవేత్తలు కలిసి నిర్ణయం తీసుకొని రైతులకు గిట్టుబాటు ధర కల్పించేలా ప్రణాళిక రూపొందించాలని కోరారు రైతు బజార్లను ఏర్పాటు చేసి ప్రభుత్వం రైతులే స్వయంగా వచ్చి అమ్ముకునేలా రైతుబజార్ లను ఏర్పాటు చేయాలి ప్రత్యామ్నాయ పంటలపై రైతులకు అవగాహన కల్పించాలని కోరారు ఈ సేవా కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ కొయ్యడ రవి, గుగులోత్ ప్రభాకర్, బింగి నరసింహులు ,పండుగ నరేష్, గొల్లూరి చందు, బొట్ల రమేష్, చిద్దిరాల నవీన్, ఎండి అఫ్రోజ్ కోడం మణి, అర్జున్ తదితరులు పాల్గొన్నారు



# విజ్ఞన్న మృతి జర్నలిస్టు లోకానికి తీరని లోటు

## సీనియర్ జర్నలిస్టు రచ్చ విజయ్ కుమార్ కు ఘన నివాళి



**మన ప్రజాగళం, జనగామ**

జనగామ జిల్లా సీనియర్ జర్నలిస్టు రచ్చ విజయ్ కుమార్ పత్రికారంగానికి చేసిన సేవలు మరువలేని పలువురు జర్నలిస్టులు అన్నారు. విజయ్ కుమార్ (75) అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలిసిందే జనగామకు చెందిన సీనియర్ జర్నలిస్టులు నల్ల లక్ష్మీపతి, మాదంశెట్టి వేణుమాధవ్ గుప్తా, చింతకింది కృష్ణమూర్తి, మన చౌరాస్తా ఎడిటర్ ఉప్పలంచి నరేందర్ గురువారం హైదరాబాద్ లోని విజయ్ కుమార్ స్వగృహంలో ఆయన మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాలుగు దశాబ్దాల పాటు వివిధ దినపత్రికల్లో పనిచేసి విజ్జన్న అధికారులు, ప్రజాప్రతినిధులతో పాటు అన్ని వర్గాల ప్రజల గుండెల్లో నిలిచారన్నారు. ఆయన మృతి జర్నలిస్ట్ లోకానికి తీరనిలోటు అని అన్నారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులు బంధువులకు ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు.

## మల్లు స్వరాజ్యం జీవితం

# నేటి మహిళలకు ఆదర్శం



**మన ప్రజాగళం, జనగామ**

అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా జనగామ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు మల్లు స్వరాజ్యం నాలుగవ వర్ధంతి వారోత్సవం సందర్భంగా జనగామ పట్టణం గిర్నిగడ్డలో రాజరాజేశ్వరి వృద్ధాశ్రమంలో పండ్లు పంపిణీ కార్యక్రమం చేశారు స్వరాజ్యం చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఇర్రి అహల్య ఎండి షబానా మాట్లాడారు మల్లు స్వరాజ్యం జీవితం ఆదర్శంగా తీసుకొని నేటి మహిళలు యువత పనిచేయాలన్నారు మల్లు స్వరాజ్యం అంటే తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటమని తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం అంటే మల్లు స్వరాజ్యమే అన్నారు భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం ఆనాడు దొరలకు జాగిర్దారులకు నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా తన 13 సంవత్సరాల వయస్సులోనే తుపాకి పట్టి పేద ప్రజల పక్షాన ప్రజలందరినీ ఏకం చేసి మహిళలని బతుకమ్మ పాటలతో ఐక్యం చేసి తుపాకీ శిక్షణ ఇచ్చి మహిళల్ని పోరాటంలోకి తీసుకువచ్చి బాంచన్దొరనే వారితో ఒడిసెలు తుపాకులు పట్టించి తిరుగుబాటు నేర్పించిన పోరాట యోధురాలు మల్లు స్వరాజ్యం అన్నారు 4000 మంది ప్రాణాలర్పించి అమరులైనారు ఆ పోరాట ఫలితంగా 10 లక్షల ఎకరాలు పేద ప్రజలకు భూ పంపిణీ జరిగిందన్నారు గ్రామ స్వరాజ్యాలు ఏర్పాటయి స్వేచ్ఛ జీవితం గడిపారన్నారు పేదలు మరియు మహిళలకు కొంతమేర విముక్తి లభించింది అన్నారు ఈ తెలంగాణ సాయుధ పోరాట ఫలితంగానే భూ సీలింగ్ చట్టం నెహ్రూ ప్రభుత్వం ఎజెండాపైకి తీసుకువచ్చింది అన్నారు రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి అసెంబ్లీలో కూడా మహిళా సమస్యలు రైతుల సమస్యలు ప్రజా సమస్యల లేవనెత్తి పరిష్కారం కోసం చట్టసభల్లో బయట పోరాడి సమస్య పరిష్కారమయ్యేంతవరకు పోరాడిన వీర వనిత మల్లు స్వరాజ్యం అన్నారు చనిపోయే క్షణం వరకు చావుతో పోరాడుతూ రైతు రాజ్యం వస్తుందని సమ సమాజం రావాలని మాట్లాడలేని పరిస్థితిలో పేపర్ పై రాసి చనిపోయిందన్నారు నేటి ప్రభుత్వాలు మళ్లీ పేదల భూములను గుంజుకొని కార్పొరేట్ల కట్టబెడుతూ రైతులకు నష్టం చేసే చట్టాలను తీసుకువచ్చిందన్న రూ నేడు మహిళలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని గృహహింస లు అత్యాచారాలు కుల దురంకార హత్యలు హత్యలు పని ప్రదేశాలలో వేధింపులు రోజురోజుకి పెరుగుతున్నాయి అన్నారు సమాన పనికి సమాన వేతనం లభించడం లేదని అన్నారు స్వరాజ్యం కార్యదీక్ష స్ఫూర్తితో మహిళలు యువత సంఘటితమై హక్కుల కోసం పోరాడాలన్నా రూ స్వరాజ్యం గారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే ఆమెకు ఇచ్చే అసలైన నివాళి అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి మోకు భవాని పట్టణ కార్యదర్శి పందిళ్ళ కళ్యాణి జిల్లా కమిటీ సభ్యులు చింతల శ్రీలత బండ రమాదేవి కొండ వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు



# యువత విద్యతో పాటు సామాజిక సేవ లక్ష్యంగా ఉండాలి



**సంగారెడ్డి, మన ప్రజాగళం**

తారా ప్రభుత్వ కళాశాల ,ఎన్ఎస్ఎస్ విభాగాలు రెండు మరియు నాలుగు ఆధ్వర్యంలో కల్పకూర్, అంగడిపేట గ్రామాలలో మరియు ఎన్ ఎస్ ఎస్ 3 ఆధ్వర్యంలో మల్కాపూర్ లో రెండవ రోజు శీతాకాల శిబిరంలో భాగంగా గైడెన్స్ పైన అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని తెలిపినారు. అజీమ్ ప్రేమ్జీ ఫౌండేషన్ కళాశాల క్యారియర్ గైడెన్స్ సెల్ సహకారంతో పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని, ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్ గా విచ్చేసిన అజీమ్ ప్రేమ్ జీ ఫౌండేషన్ అధికారి కుమార్ మాట్లాడుతూ పేద విద్యార్థులకు అజీమ్ ప్రేమ్ జీ విశ్వవిద్యాలయం ఏడు కోర్సులలో ఉచితంగా హాస్టల్ సదుపాయముతో పాటు విద్యను అందించడం జరుగుతుందని, విద్యార్థులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని తెలిపినారు. మల్కాపూర్ గ్రామంలో బాలికల శీతాకాల శిబిరములో హై స్కూల్ గెజిటెడ్ హెచ్.ఎం. యాదగిరి మాట్లాడుతూ విద్యార్థులు విద్యతోపాటు సామాజిక సేవలో భాగస్వాములు కావాలని తెలుపుతూ ఎన్ఎస్ఎస్ ఆవశ్యకతను వివరించడం జరిగిందని ప్రోగ్రాం అధికారి డాక్టర్ వాణి తెలిపినారు. ప్రాథమిక పాఠశాల హెడ్మాస్టర్ సాంబశివుడు మాట్లాడుతూ విద్యార్థులు సామాజిక స్పృహను కలిగి ఉండాలని, సామాజిక సేవ పట్ల సరియైన అవగాహనను పెంచుకొని సమాజ అభివృద్ధికి తోడ్పడాలని తెలిపినారు. భారతదేశ అభివృద్ధి యువతరం పైననే ఆధారపడిందని, యువత దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ జగదీశ్వర్, డాక్టర్ సదయకుమార్, డాక్టర్ వాణి ,డాక్టర్ సిహెచ్ జోష్నా, క్యారీర్ గైడెన్స్ సెల్ కన్వీనర్ కరుణ, అధ్యాపకులు మిథున్ కుమార్ రాథోడ్, టి ఎస్ కే సి మెంటర్ రమణారావు ,హై స్కూల్ గెజిటెడ్ హెచ్ఎం యాదగిరి, ప్రాథమిక పాఠశాల హెచ్ఎం సాంబశివుడు, పాఠశాల అధ్యాపక బృందము తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా

# ముందస్తుగా కట్టుదిట్టమైన చర్యలు

**మన ప్రజాగళం, సంగారెడ్డి**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాపాలనప్రగతి ప్రణాళిక, 99 రోజుల కార్యాచరణ కార్యక్రమంలో భాగంగా వచ్చే నెల 2వ తేదీ నుంచి జిల్లాలో గ్రామసభలను సమర్థవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పిప్రావీణ్య ,మండలపరిషత్ అధికారులు, మునిసిపల్ కమీషనర్ల ను ఆదేశించారు . మంగళవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పాండు, డిప్యూటీ జెడ్పీ సీఈఓ స్వప్న, ఇరిగేషన్ ఈఈ జై భీమ్‌లతో కలిసి నిర్వహించిన వీడియో సమీక్ష సమావేశం లో, ప్రజాపాలనప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గ్రామసభల ఏర్పాట్లు , జిల్లా లో తాగునీటి సరఫరా పై సమీక్షించారు. ఈ సందర్భముగా కలెక్టర్ మాట్లాడుతూ ... తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదించిన 99 రోజుల కార్యాచరణ ప్రణాళికను ప్రజా ప్రతినిధులతో సమన్వయం చేసుకుని గ్రామసభలను నిర్వహించాలని, లబ్ధిదారుల ఎంపికకు సంబంధించిన వివరాలను ముందుగానే సిద్ధం చేయాలని సూచించారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు సులభంగా అర్థమయ్యే విధంగా తెలియజేయాలని, సంబంధిత శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పని చేసి గ్రామసభలను విజయవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. అనంతరం జిల్లాలోని గ్రామాలు ,పట్టణాలలో వేసవిలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తుగా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. ప్రతి గ్రామపంచాయతీ, మునిసిపాలిటీలలో తాగునీటి సమస్యలను క్షేత్రస్థాయిలో ముందుగానే గుర్తించి, ఎక్కడా నీటి ఎద్దడి లేకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు . అత్యవసర పరిస్థితుల్లో గ్రామపంచాయతీ వాటర్ ట్యాంకర్లను సిద్ధంగా ఉంచాలని తెలిపారు. గ్రిడ్ సరఫరాలో ఇబ్బందులు తలెత్తితే ప్రైవేట్ వాటర్ ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయాలని సూచించారు. నీటి సరఫరా వ్యవస్థను నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన మరమ్మత్తులు వెంటనే చేపట్టాలని సూచించారు. నీటి నాణ్యతను నిరంతరం పరిశీలించి స్వచ్ఛమైన తాగునీరు అందించాలని, ప్రతి హ్యాబిటేషన్‌కు నీటి సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నేషనల్ హైవే పనులు జరుగుతున్న ప్రాంతాల్లో పైపులు దెబ్బతినకుండా, నీటి సరఫరా అంతరాయం కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. జిల్లా హ్యాండ్ పంపులు, పంప్‌సెట్లు, చిన్న చిన్న రిపేర్లు ఉంటె మరమ్మత్తులను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. బ్లీచింగ్ పౌడర్ సరిపడా నిల్వ ఉంచి నీటి శుద్ధి చేయాలని, ప్రతి నెల 1, 11, 21 తేదీలలో ట్యాంకుల శుభ్రత నిర్వహించాలని సూచించారు. పైపులైన్ లీకేజీలు, పంప్‌సెట్ లోపాలను 24 గంటల్లో సరిచేయాలని ఆదేశించారు. గ్రిడ్ సరఫరాలో ఇబ్బందులు తలెత్తితే ప్రైవేట్ వాటర్ ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయాలని సూచించారు. నీటి నాణ్యతను పరిశీలించి స్వచ్ఛమైన తాగునీరు అందించాలని, ప్రతి హ్యాబిటేషన్‌కు నీటి సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్రిడ్‌లో చిన్న సమస్యలను ముందుగానే గుర్తించి పరిష్కరించాలని, నేషనల్ హైవే పనుల కారణంగా పైపులు దెబ్బతిని నీటి సరఫరా అంతరాయం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తాగునీటి సమస్యలపై ఫిర్యాదుల కోసం టోల్ ఫ్రీ నంబర్ 1916 గురించి ప్రజలకు తెలిసేలా విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు. ఈ వీడియో సమీక్షలో మునిసిపల్ కమీషనర్లు ,మండలపరిషత్ అధికారులు ,ఆర్ డబ్ల్యూ ఏ ఈ లు, సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జనగామ జిల్లా టీజీ బి.ఎన్.ఆర్.కె.ఎస్ మహాసభ పోస్టర్

# ఆవిష్కరించిన కార్మిక శాఖ మంత్రి వివేక్




**మన ప్రజాగళం, జనగామ**

టీజీ బి.ఎన్.ఆర్.కె.ఎస్ భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం దరిపల్లి చంద్ర మేరకు గురువారం రోజు కార్మిక శాఖ మంత్రి కలవడానికి హైదరాబాద్ కు వెళ్లి మంత్రి వివేక్ వెంకటస్వామి ని భవన నిర్మాణం గల కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దరిపల్లి చంద్ర అన్న ఆధ్వర్యంలో కలవడం జరిగింది ఏప్రిల్ ఏడో తారీఖు జనగామ జిల్లాలో జరగబోయే జిల్లా మాసభకు కార్మిక శాఖ మంత్రివర్యులు విచ్చేయుచున్నారు రాష్ట్ర టీజీ బి.ఎన్.ఆర్.కె.ఎస్ రాష్ట్ర అధ్యక్షులు మరియు కార్మికుల ఆశాజ్యోతి అనునిత్యం కార్మికులతోటి ఉంటున్న నాయకుడు సంక్షేమ పథకాలు కొట్లాలి తెచ్చే నాయకుడు అన్నా అంటే ఉన్న అనే నాయకుడు పట్టుబట్టి జనగామ జిల్లా మహాసభకు మంత్రి వెంటబడి మాట ఇచ్చేదాకా వదిలిపెట్ట నాయకుడు మన చంద్ర వారితోపాటు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గిన్నారపు మహేందర్ రాష్ట్ర కార్యదర్శి రాస మల్ల కొమురయ్య రాష్ట్ర నాయకులు భీమారి నరసింహన్న జిల్లా అధ్యక్షులు తుడి అంజయ్య యాదాద్రి భువనగిరి జిల్లా మాజీ అధ్యక్షులు నరాల శంకరన్న యాదాద్రి జిల్లా అధ్యక్షుల మోర శీనన్న తుర్కపల్లి మండల అధ్యక్షులు మల్లేషన్న జిల్లా కోకోనర్ నిర్మల సత్యం తదిత కార్మికులు పాల్గొన్నారు.

## అతివేగం, ట్రాఫిక్ నియమాలు పాటించకపోవడం వల్లనే

# రోడ్డు ప్రమాదాలు

**జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్, ఐపీఎస్**

**డిఫెన్సివ్ డ్రైవింగ్ సంస్కృతిని ప్రతి ఒక్కరూ అలవాటు చేసుకోవాలి**

**పోలీస్ కళాబృందం ద్వారా ట్రాఫిక్ నియమాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం**





మన ప్రజాగళం, జగిత్యాల జిల్లా ప్రతినిధి

రోడ్డు ప్రమాదాలను నియంత్రించి, ప్రతి పౌరుడు సురక్షితంగా గమ్యస్థానానికి చేరుకోవాలనే లక్ష్యంతో తెలంగాణ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "Arrive Alive A Campaign for Safer Roads in Telangana కార్యక్రమంలో భాగంగా ఈరోజు జగిత్యాల పట్టణంలోని ఓల్డ్ బస్ స్టాండ్ వద్ద రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్, ఐపీఎస్ గారు మాట్లాడుతూ, ప్రస్తుత కాలంలో ఇతర ప్రమాదాల కంటే రోడ్డు ప్రమాదాల వల్లనే ఎక్కువ మంది ప్రాణాలు కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ప్రమాదాలను గణనీయంగా తగ్గించేందుకు జిల్లా పోలీస్ శాఖ కట్టుదిట్టమైన చర్యలతో పాటు విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నదని తెలిపారు. గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు రోడ్డు భద్రతా వ్యవస్థలను బలోపేతం చేయడం, ప్రజల్లో డిఫెన్సివ్ డ్రైవింగ్ సంస్కృతిని పెంపొందించడం ముఖ్య లక్ష్యమని స్పష్టం చేశారు. రోడ్డు ప్రమాదాల్లో అధిక శాతం అతివేగం, మద్యం సేవించి వాహనం నడపడం, మొబైల్ ఫోన్ వినియోగం, ట్రాఫిక్ నియమాలను పాటించకపోవడం వంటి కారణాల వల్లనే జరుగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వాహనం నడిపి, తమతో పాటు ఇతరుల ప్రాణాలను కాపాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో భాగంగా పోలీస్ కళాబృందం సభ్యులు పాటలు, నాటికల ద్వారా ట్రాఫిక్ నియమాల ప్రాముఖ్యతను ప్రజలకు సులభంగా అర్థమయ్యే విధంగా వివరించారు. హెల్మెట్ ధరించడం, సీట్ బెల్ట్ వినియోగం, మద్యం సేవించి వాహనం నడపకూడదనే నిబంధనలు, అతివేగం వల్ల కలిగే ప్రమాదాలు వంటి అంశాలను ప్రభావవంతంగా ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఆకర్షణగా నిలిచింది యమధర్మరాజు మరియు చిత్రగుప్తుడు వేషధారణలో ప్రదర్శించిన నాటిక. ఈ నాటికలో రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయిన వ్యక్తుల జీవితాలను ప్రతిబింబిస్తూ, వారి నిర్లక్ష్యం ఎలా ప్రాణాంతక పరిణామాలకు దారితీసిందో హృద్యంగా చూపించారు. యమధర్మరాజు, చిత్రగుప్తుడు పాత్రల ద్వారా ప్రతి మనిషి తన చర్యలకు తానే బాధ్యత వహించాల్సిన అవసరాన్ని స్పష్టం చేస్తూ, చిన్న పొరపాటు కూడా ఎంతటి పెద్ద నష్టానికి కారణమవుతుందో సందేశాత్మకంగా తెలియజేశారు.

వినోదంతో పాటు విలువైన సందేశాన్ని అందించిన ఈ ప్రదర్శన అక్కడున్న విద్యార్థులు, ప్రజలను విశేషంగా ఆకట్టుకుని, రోడ్డు భద్రతపై లోతైన ఆలోచన కలిగించింది. ముఖ్యంగా యువతలో ట్రాఫిక్ నియమాల పట్ల బాధ్యతాభావం పెంపొందించడంలో ఈ కార్యక్రమం కీలక పాత్ర పోషించింది. ఈ కార్యక్రమంలో డీఎస్పీ రఘు చందర్, మున్సిపల్ చైర్మన్ సమీండ్ల వాణి శ్రీనివాస్, ఇన్‌స్పెక్టర్లు సుధాకర్, కరుణాకర్, ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు. సుమారు 300 మంది విద్యార్థులు, ప్రజలు ఈ అవగాహన కార్యక్రమంలో పాల్గొని రోడ్డు భద్రతపై అవగాహన పొందారు.



## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలి

### నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్.



మన ప్రజాగళం, జగిత్యాల జిల్లా ప్రతినిధి

గురువారం ఇబ్రహీంపట్నం మండలం గోధూరు గ్రామంలోని నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్.



ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతంగా చేయాలని అధికారులకు ఆదేశించిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ మంజూరైనా ఇందిరమ్మ ఇండ్లను పూర్తిస్థాయిలో గ్రౌండింగ్ చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం నిర్మించుకునే ప్రతి ఇంటికి తెలంగాణ ప్రభుత్వం 5 లక్షల రూపాయలు అందజేస్తుందని తెలిపారు. ఇటుక, కంకర, బేస్మెంట్ పై ధరల నియంత్రణ ఇండ్లు లబ్ధిదారులకు ధరలు అనుగుణంగా ఉండేలా అధికారులను కమిటీ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు . ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వెనుకబడి ఉన్నట్లయితే వేగవంతం పెంచాలని అధికారులకు ఆదేశించారు. గడువులోపు వారికి కేటాయించిన టార్గెట్లను సకాలంలో పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ భవనాలు ప్రభుత్వం నిర్దేశించిన పరిణామం కలిగి ఉండాలని లబ్ధిదారులకు మరియు నిర్మాణాన్ని సకాలంలో నిర్మించుకునేందుకు కావాల్సిన మేస్త్రీలు, కార్మికులను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. ఆర్థిక పరమైన సమస్యలుంటే ఐకేపి సహకార సంఘాల ద్వారా రుణాలు పొందాలని అన్నారు. దశలవారిగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు బిల్లులు చెల్లింపు నేరుగా ఆధార్ లింక్ చేయబడిన లబ్ధిదారుడి ఖాతాలో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం పలు మార్కింగ్, బెస్మెంట్, స్లాబ్ లెవెల్ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించి ఇళ్ల లబ్ధిదారులతో నేరుగా మాట్లాడుతూ ఇళ్ల నిర్మాణాలు త్వరగా పూర్తిచేసి గృహప్రవేశం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మెట్ పెల్లి ఆర్డీవో నరసింహ రావు, ఈఈపిఆర్ లక్ష్మణ్ రావు, హౌసింగ్ పిడి ప్రసాద్, తహసీల్దార్, ఎంపిడివో, సంబంధిత అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించడం ప్రభుత్వ ముఖ్య లక్ష్యం

మన ప్రజాగళం, జగిత్యాల జిల్లా ప్రతినిధి



గురువారం ఇబ్రహీంపట్నం మండలం డబ్బా గ్రామంలో జిల్లాలో తాగునీటి సరఫరా వ్యవస్థను సమర్థవంతంగా నిర్వహించేందుకు చేపడుతున్న చర్యలను పరిశీలిస్తూ జిల్లా అధికారుల బృందం మిషన్ భగీరథ (ఆర్‌డబ్ల్యూఎస్) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా 145 మీణ సామర్థ్యం గల వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్‌లోని వివిధ విభాగాలను అధికారులు పరిశీలించారు. ఫిల్టర్ హౌస్, సెడిమెంటేషన్ ట్యాంకులు, క్లారిఫికేషన్ ప్రక్రియలు, శుద్ధి విధానాలపై సమగ్రంగా ఆరా తీశారు. నీటి శుద్ధి ప్రక్రియలో నాణ్యత ప్రమాణాలు తప్పకుండా పాటించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్లాంట్ వద్ద నీటి ప్రవాహం, శుద్ధి ప్రక్రియ, పంపిణీ వ్యవస్థలను ప్రత్యక్షంగా పరిశీలించిన అధికారులు, ప్రజలకు అందుతున్న తాగునీరు సురక్షితంగా మరియు నిరంతరంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎక్కడైనా లోపాలు ఉంటే వెంటనే సరిదిద్దాలని, నిర్వహణలో నిర్లక్ష్యం ఉండకూడదని స్పష్టం చేశారు. అనంతరం మిషన్ భగీరథ కార్యాలయాన్ని సందర్శించి సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహణ, మరమ్మత్తులు, నీటి సరఫరా అంతరాయం లేకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. గ్రామాలు, పట్టణాల్లో తాగునీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా సమన్వయంతో పనిచేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించడం ప్రభుత్వ ముఖ్య లక్ష్యమని, అందుకు అనుగుణంగా ప్రతి దశలో నాణ్యత, సమయపాలనపై ప్రత్యేక దృష్టి పెట్టాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మెట్ పెల్లి ఆర్డీవో నరసింహ రావు, ఈ ఈ జానకి, డి ఈ జలంధర్ రెడ్డి, తహసీల్దార్ లు, ఎంపిడివోలు, సంబంధిత శాఖల అధికారులు, ఇంజనీర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లాలో ఇంధన కొరత లేదు వదంతులను నమ్మవద్దు: అడిషనల్ కలెక్టర్ మాధురి

మన ప్రజాగళం, సంగారెడ్డి



జిల్లాలో పెట్రోల్, డీజిల్, ఎల్‌పీజీ వంటగ్యాస్‌కు ఎలాంటి కొరత లేదని అడిషనల్ కలెక్టర్ మాధురి స్పష్టం చేశారు. ప్రజలు ఎలాంటి ఆందోళన చెందకుండా, వదంతులను నమ్మవద్దని ఆమె కోరారు. గురువారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో పౌర సరఫరాల శాఖ అధికారులతో నిర్వహించిన సమావేశంలో పెట్రోల్, డీజిల్, ఎల్‌పీజీ వంటగ్యాస్ నిల్వలపైసమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ,జిల్లాలో ఇంధన నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని, పెట్రోల్ బంక్‌లు మరియు గ్యాస్ ఏజెన్సీలకు సరఫరాలు యథావిధిగా కొనసాగుతున్నాయని తెలిపారు. ఇటీవల పెట్రోల్ బంక్‌ల వద్ద కనిపిస్తున్న క్యూలను చూసి కొరత ఉందనే తప్పుడు ప్రచారం జరుగుతోందని, ప్రజలు అలాంటి వదంతులను నమ్మకూడదని సూచించారు. అవసరం లేకుండా ముందస్తుగా నిల్వ చేసుకోవడం వల్లే డిమాండ్ ఒక్కసారిగా పెరుగుతోందని పేర్కొన్నారు. జిల్లాలో సాధారణంగా రోజుకు సుమారు 10 వేల ఎల్‌పీజీ సిలిండర్ల బుకింగ్స్ ఉండగా, వదంతుల ప్రభావంతో అది 16 వేల వరకు పెరిగిందని తెలిపారు. అయినప్పటికీ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేదని, రెగ్యులర్ కోట యథావిధిగా అందుతోందని స్పష్టం చేశారు. పెట్రోల్, డీజిల్‌ను కంటైనర్లు, డబ్బాలలో తీసుకెళ్లడం చట్టవ్యతిరేకమే కాకుండా ప్రమాదకరమని హెచ్చరించారు. గ్యాస్ ఏజెన్సీలు, డీలర్ల కార్యకలాపాలను అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారని, కృత్రిమ కొరత సృష్టించే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సమావేశంలో డీఎం సివిల్ సప్లై అంబదాస్, ఏఎస్‌వో రాజేశ్వర్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## అల్లామియా గుట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెగా హెల్త్ క్యాంప్



మన ప్రజాగళం, జగిత్యాల జిల్లా ప్రతినిధి

పట్టణంలోని అల్లా మియా గుట్ట అర్బన్ హెల్త్ సెంటర్ లో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 100 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత-గంగాధర్, వైస్ చైర్మన్ షాషేద్ ఉల్ అహద్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా డిప్యూటీ డీఎంహెచ్ఓ శ్రీనివాస్ వైద్య శిబిరాన్ని సందర్శించి నిర్వహణ, వైద్య సేవలను పరిశీలించారు. శిబిరంలో గైనకాలజీ విభాగానికి డా.మాధవి,, పీడియాట్రిక్స్‌కు డా. భూమేశ్వర్, నేత్ర వైద్యానికి డా.నేహా తబ్బాసుమ్, డా. స్వాతి లక్ష్మణ్ వైద్య సేవలు అందించారు. జనరల్ మెడిసిన్ విభాగంలో డా.నివేదిత, దంత వైద్య విభాగం లో డాక్టర్. లక్ష్మీ రోగులను పరీక్షించి చికిత్స అందించారు. అర్బన్ హెల్త్ సెంటర్ వైద్యురాలుడా. స్వాతి లక్ష్మణ్ ఆధ్వర్యంలో ఈ వైద్య శిబిరం నిర్వహించగా, స్థానిక ప్రజలు భారీగా తరలివచ్చి వైద్య సేవలను వినియోగించుకున్నారు. రోగులకు అవసరమైన మందులు పంపిణీ చేయడంతో పాటు, ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత- గంగాధర్ మాట్లాడుతూ గ్రామీణ,పట్టణ ప్రాంతాల్లో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. వైద్య సిబ్బంది సమయపాలన పాటిస్తూ బాధ్యతతో పనిచేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు తిరుమల గంగాధర్, హెల్త్ ఎడ్యుకేటర్లు తులసి రమణ, ధనుంజయ, పీహెచ్ఎం ఎంఏ.మాజీద్, ల్యాబ్ టెక్నీషియన్లు రమ్య, సాజీద్ అలీ, కౌన్సిలర్ మల్లికార్జున్, ఎస్ ఎస్ కే మేనేజర్ సంతోష్, ఎన్జీవో ప్రతినిధులు నాగరాజు, శంకర్,ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు,స్థానిక నాయకులు, వైద్య సిబ్బంది,ప్రజలు పాల్గొన్నారు.



## రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలి



మన ప్రజాగళం, జగిత్యాల జిల్లా ప్రతినిధి

జగిత్యాల జిల్లాలో గురువారం రోజున ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ)ను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవలు, సదుపాయాలు, ఔషధాల లభ్యత, వైద్య సిబ్బంది హాజరు వంటి అంశాలను సమగ్రంగా పరిశీలించారు. రోగులతో మాట్లాడి వారికి అందుతున్న చికిత్సపై వివరాలు తెలుసుకున్నారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని అధికారులకు సూచించారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని పేర్కొన్నారు. ఆసుపత్రిలో పరిశుభ్రతను కాపాడుతూ, సమయానికి వైద్య సేవలు అందించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అదనంగా, అత్యవసర సేవలు ఎప్పుడూ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, అవసరమైన ఔషధాల నిల్వలు సమృద్ధిగా ఉంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మెట్ పల్లి ఆర్డీవో నరసింహారావు, డిప్యూటీ ఇవీ&యూ జైపాల్ రెడ్డి, తహసిల్దార్, ఎంపీడీవో సంబంధిత శాఖల అధికారులు, వైద్య సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ మోసలకు గురైతే వెంటనే
# 1930కి ఫిర్యాదు చేయాలి

**సైబర్ క్రైమ్ డీఎస్పి వెంకటరమణ**

**డిగ్రీ గురుకుల విద్యార్థినులకు సైబర్ నేరాల నివారణ పై అవగాహన కార్యక్రమం**




మన ప్రజాగళం, జగిత్యాల జిల్లా ప్రతినిధి
ఉమెన్ ఎంపవర్మెంట్ ప్రోగ్రామ్ లో భాగంగా ప్రభుత్వ గురుకుల డిగ్రీ కళాశాలలో సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సైబర్ క్రైమ్ డీఎస్పీ వెంకటరమణ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థినులకు సైబర్ భద్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ.. మహిళలు, ముఖ్యంగా విద్యార్థినులు సోషల్ మీడియా వేదికల ద్వారా జరుగుతున్న వివిధ రకాల మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. సైబర్ స్టాకింగ్, సైబర్ బుల్లీయింగ్ వంటి సమస్యలు ఇటీవలి కాలంలో పెరుగుతున్నాయని, సోషల్ మీడియా లేదా మెసేజింగ్ యాప్స్ ద్వారా అసభ్యకరమైన సందేశాలు పంపడం, వేధించడం, బెదిరించడం వంటి చర్యలు సైబర్ నేరాల పరిధిలోకి వస్తాయని వివరించారు. ఇలాంటి ఘటనలు ఎదురైనప్పుడు భయపడకుండా వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. అలాగే ఫేక్ సోషల్ మీడియా ప్రొఫైల్‌ల ద్వారా జరుగుతున్న మోసాలపై కూడా అవగాహన కల్పించారు. ఇతరుల పేరుతో నకిలీ ఖాతాలను సృష్టించి డబ్బులు అడగడం, వ్యక్తిగత వివరాలు సేకరించడం వంటి ఘటనలు ఎక్కువగా జరుగుతున్నాయని తెలిపారు. అందువల్ల సోషల్ మీడియాలో తెలియని వ్యక్తులతో వ్యక్తిగత వివరాలు పంచుకోవద్దని సూచించారు. విదేశాల్లో ఉద్యోగం, గిఫ్ట్ పంపిస్తున్నామని చెప్పి డబ్బులు అడిగే మోసాలకు గురికాకుండా జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. అదేవిధంగా ఫిషింగ్ లింకులు పంపించి డేటా దొంగిలించడం, ఓటీపీలు తీసుకోవడం వంటి సైబర్ మోసాల గురించి కూడా వివరించారు. సోషల్ మీడియా ఖాతాలకు బలమైన పాస్‌వర్డ్‌లు ఉపయోగించడం, ప్రైవసీ సెట్టింగ్స్‌ను సరిచేసుకోవడం, అనుమానాస్పద లింకులను క్లిక్ చేయకపోవడం వంటి భద్రతా చర్యలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. సైబర్ మోసాలకు గురైనప్పుడు వెంటనే 1930 హెల్ప్‌లైన్ నంబర్‌కు కాల్ చేయాలని, అలాగే https://cybercrime.gov.in వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో కూడా ఫిర్యాదు నమోదు చేయవచ్చని తెలిపారు. బాధితులు ఆలస్యం చేయకుండా వెంటనే సమాచారం అందిస్తే మోసపోయిన డబ్బులను తిరిగి పొందే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని చెప్పారు.

కార్యక్రమం అనంతరం విద్యార్థినులు అడిగిన వివిధ సందేహాలకు అధికారులు సమాధానాలు ఇచ్చారు. సైబర్ నేరాల నివారణకు ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలని సూచిస్తూ విద్యార్థినులతో సైబర్ క్రైమ్ అవగాహన ప్రతిజ్ఞ చేయించారు. సైబర్ భద్రతపై అవగాహన పెంచేందుకు పోస్టర్ ప్రెజెంటేషన్ కార్యక్రమం కూడా నిర్వహించారు.


# ట్రాఫిక్ నిబంధనలపై విస్తృత స్థాయిలో అవగాహన..!



మన ప్రజా గళం సిద్దిపేట జిల్లా ప్రతినిధి మార్చి 26 ; సిద్దిపేట పోలీస్ కమిషనర్ ఎస్.రశ్మీ పెరుమాళ్ ఆదేశానుసారంగా సిద్దిపేట పట్టణంలోని మోడ్రన్ బస్టాండ్ వద్ద గురువారం రోజు ద్విచక్ర వాహన దారులకు, ప్రయాణికులకు విస్తృత స్థాయిలో అవగాహన కలిపిస్తూ, ద్విచక్ర వాహనా ధారులు ఐఎస్ఐ ముద్ర కలిగిన హెల్మెట్ ధరించాలని, కార్లలో ప్రయాణించే వారు తప్పనిసరిగా సీట్ బెల్ట్ పెట్టుకోవాలని సూచించారు. వేగం కన్నా ప్రాణం ముఖ్యం అని గుర్తు చేస్తూ, పరిమితికి మించిన వేగంతో వాహనాలు నడపవద్దని కోరారు. సిగ్నల్ దాటి వేయడం వల్ల జరిగే ప్రమాదాల గురించి వివరించారు, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను స్వచ్ఛందంగా పాటించాలని పిలుపునిచ్చారు. డ్రంక్ అండ్ డ్రైవ్ వల్ల కలిగే అనర్థాలను ప్రయాణికులకు వివరించారు. రోడ్డు భద్రత అనేది కేవలం పోలీసుల బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడు బాధ్యతగా వ్యవహరించినప్పుడే ప్రమాద రహిత సిద్దిపేటను సాకారం చేసుకోవచ్చని సిద్దిపేట ట్రాఫిక్ పోలీసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్.ఐ గోపాల్ రెడ్డి, ఎస్.ఐ ఉమేష్ ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

# లక్ష మెజారిటీని దెబ్బతీసి చూపించాం..!

- సమయం వచ్చినప్పుడు సిద్దిపేటలో సీఎం రేవంత్ రెడ్డి పోటీ చేస్తారు.
- సిద్దిపేట ప్రజలు త్వరలోనే వారసత్వ, కుటుంబ పాలనకు బుద్ధి చెపుతారు.
- సిద్దిపేటలో ఎప్పటికైనా కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం.
- బీఆర్ఎస్ పాలన నచ్చకపోవడంతో ప్రజలు మీకు తగిన బుద్ధి చెప్పారు.
- రాజకీయ ఉనికి కోసం బీఆర్ఎస్ నాయకులు పాకులాడుతున్నారు.
- తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ తో అభివృద్ధి సాధ్యం.
- మరో 10 సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటుంది.



మన ప్రజా గళం సిద్దిపేట జిల్లా ప్రతినిధి మార్చి 26 ; వచ్చే ఎన్నికల్లో 2029లో కాంగ్రెస్ అభ్యర్థిపై ఎమ్మెల్యే హరీష్ రావు గెలిచి చూపించాలని సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణం అధ్యక్షుడు అత్తు ఇమామ్ అన్నారు. గురువారం రోజు గుడియా సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ మాట్లాడుతూ, సిద్ధిపేట నియోజకవర్గంలో గత ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసి ఎమ్మెల్యే హరీష్ రావు లక్ష మెజారిటీని దెబ్బతీసి చూపించామని తెలిపారు. సిద్ధిపేటలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పోటీ చేసి గెలవాలి అని హరీష్ రావు బడాయి మాటలు మాట్లాడుతున్నారని సమయం వచ్చినప్పుడు సిద్ధిపేటలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పోటీ చేస్తారని చిత్తుగా మిమ్మల్ని ఓడించే భాధ్యత కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తీసుకుంటారని అన్నారు. సిద్ధిపేట నియోజకవర్గం ప్రజలు కల్వకుంట్ల కుటుంబమా వారసత్వం పాలన చూసి విసిగి పోయారని ప్రజలు త్వరలోనే వారసత్వ మీ కుటుంబ పాలనకు బుద్ధి చెపుతారని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో 2029లో కాంగ్రెస్ పార్టీ గెలువదని చివరి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని హరీష్ రావు అనడం విడ్డూరంగా ఉందని, బీఆర్ఎస్ వారికి పాలన నచ్చకపోవడంతో ప్రజలు మీకు తగిన బుద్ధి చెప్పిన మీ పార్టీ నాయకులకు ఇంకా మార్పు రాలేదని విమర్శించారు. రాజకీయ ఉనికి కోసం బీఆర్ఎస్ నాయకులు పాకులాడుతున్నారని మీరు ఎన్ని నాటకాలు జిమ్మిక్కులు చేసిన ప్రజలు మీ పార్టీని నమ్మే పరిస్థితిలో లేరని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజలకు ఇచ్చిన హామీలను ఆరు గ్యారంటీలను అమలు చేసి చూపించామని అన్నారు. హామీలు ఎక్కడ అమలు చేస్తామని బిఆర్ఎస్ నాయకులలో భయం పట్టుకుందని అందుకే విమర్శలు చేసి రాజకీయ లబ్ది పొందేందుకు చూస్తుందని అన్నారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ తో అభివృద్ధి సాధ్యం అవుతుందని ప్రజలు నమ్ముతున్నారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో సిద్ధిపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని సిద్ధిపేట నుండి గెలిచిన అభ్యర్థికి మంత్రి పదవి రావడం కూడా ఖాయమే అని అన్నారు. అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి కావాలి అని అంటే మరో 10 సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలో ఉండేలా ప్రజలు ఆశీర్వదించాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్యాదరి మధు. గయాసుద్దీన్. అర్షద్. నజ్జు. విజయ్ డానియల్. బాబా ఫరీద్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# టాటూలకు సంబంధించి ఆసక్తికర విషయం!

ఇందులో భాగంగా టాటూలు వేయించుకున్న నలుగురిలో ఒక్కరు ఆ విషయంపై విచారం వ్యక్తం చేస్తున్నారని పీటీఐ వార్తాసంస్థ వెల్లడించింది. చాలా మంది టాటూలు వేయించుకుకోవడాన్ని ఇష్టపడుతుంటారు. మరికొంతమదైతే రెగ్యులర్ గా కొత్త కొత్త టాటూలను వేయించుకుంటూ ఉంటారు. ఈ క్రమంలో కొంతమంది పేరెంట్స్ పేర్లు రాయించుకుంటే.. మరికొంతమంది ప్రియుడు, ప్రియురాలి పేర్లు రాయించుకుంటూ ఉంటారు. ఇంకొంత మంది పిల్లల పేర్లు, దేవుళ్ల బొమ్మలతో టాటూలు వేయించుకుంటుంటారు. ఈ క్రమంలో టాటూల గురించి ఒక ఆసక్తికరమైన విషయం వెలుగులోకి వచ్చింది. అవును... టాటూలంటే కొంతమంది పిచ్చి ఇష్టం ఉంటుందన్న సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా కొంతమంది పైకి బహిరంగంగా కనిపించే చోట టాటూలు వేయించుకుంటే.. కొంతమంది బయటకు కనిపించకుండా వేయించుకుంటారు. ఈ క్రమంలో చాలా మంది రెగ్యులర్ గా వాటిని మారుస్తుంటారు. మరికొంతమంది వేయించుకున్న టాటూలను కొంతకాలానికి తీసేయాలని అనుకుంటూ ఉంటారు. దీనికోసం టాటూలను రిమూవ్ చేసే క్లీనిక్కులకు వెళ్తుంటారు. ఈ సమయంలో వారి సంఖ్య పెరుగుతుందని తెలుస్తుంది. వాస్తవానికి కొంతమంది చాలా ఇంట్రస్ట్ తో టాటూలు వేయించుకుంటే.. మరికొంతమంది మాత్రం ఎమోషన్ లో వేయించేసుకుంటారు. దీంతో కొంతకాలానికి వాటిని తొలగించాలని భావిస్తుంటారు.

# పలు అభివృద్ధి నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్



మన ప్రజాగళం, జగిత్యాల జిల్లా ప్రతినిధి
ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో నిర్మాణ దశలో కొనసాగుతున్న వివో భవనం మరియు గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూజరుగుతున్న నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించి, పనులు నాణ్యతతో పాటు నిర్దిష్ట గడువులో పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రజలకు ఉపయోగపడే ఈ భవనాలు సకాలంలో అందుబాటులోకి రావడం అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. నిర్మాణంలో ఎలాంటి లోపాలు లేకుండా నిబంధనలకు అనుగుణంగా పనులు చేపట్టాలని, అవసరమైన సామగ్రి సమృద్ధిగా అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. అలాగే పనుల పర్యవేక్షణను క్రమం తప్పకుండా నిర్వహించాలని అధికారులకు సూచించారు. గ్రామ పంచాయతీ భవనం పూర్తయిన తర్వాత గ్రామ ప్రజలకు పరిపాలనా సేవలు మరింత సులభంగా అందుతాయని, వివో భవనం ద్వారా సంబంధిత సేవలు ఒకేచోట అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మెట్ పెల్లి ఆర్డీవో నరసింహ రావు, ఈ ఈ పి ఆర్ లక్ష్మణ్ రావు, హౌసింగ్ పీడీ ప్రసాద్, తహసీల్దార్, ఎంపిడివో, సంబంధిత శాఖల అధికారులు, ఇంజినీరింగ్ సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మార్వో కార్యాలయం ఆకస్మిక తనిఖీ



మన ప్రజాగళం, జగిత్యాల జిల్లా ప్రతినిధి
జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి. ఎస్. లత కథలాపూర్ తహసీల్దార్ కార్యాలయాన్ని గురువారం ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కార్యాలయంలో నిర్వహణ విధానం, రికార్డుల సంరక్షణపై సమీక్ష నిర్వహించారు. ప్రత్యేకంగా పెండింగ్‌లో ఉన్న అంశాలపై అధికారులతో సమీక్షిస్తూ, మ్యాపింగ్ పనుల పురోగతి, భూసేకరణ (Land Acquisition) సంబంధించిన వ్యవహారాలు, భూ భారతీ (Bhu Bharathi) పోర్టల్‌లో పెండింగ్‌లో ఉన్న భూ సమస్యల అప్డేట్ పై వివరాలు తెలుసుకున్నారు. పెండింగ్‌లో ఉన్న అన్ని భూ సంబంధిత సమస్యలను వేగవంతంగా పరిష్కరించి, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. అలాగే భూ రికార్డుల నిర్వహణ పారదర్శకంగా, సమర్థవంతంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల ఆర్డీవో జీవాకర్ రెడ్డి, తహసీల్దార్ మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మహిళపై దౌర్జన్యం, బలవంతపు లైంగిక దాడి చేసిన కేసులో నిందితుడికి 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష,6600 జరిమాన

**మహిళలు, యువతులు ఎలాంటి సమస్య ఉన్న నిర్భయంగా పోలీస్ లను సంప్రదించండి:జిల్లా ఎస్పి శ్రీ అశోక్ కుమార్ ఐపిఎస్**

మన ప్రజాగళం, జగిత్యాల జిల్లా ప్రతినిధి
జగిత్యాల జిల్లా గోలపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన మహిళపై లైంగిక దాడి, బెదిరింపుల కేసులో న్యాయస్థానం సంచలన తీర్పు వెలువరించింది. ఈ రోజు (26-03-2026) అదనపు జిల్లా & సెషన్స్ జడ్జి శ్రీ నారాయణ గారు కేసును విచారించి నిందితుడికి 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ. 6,600/- జరిమానా విధించారు. వివరాల్లోకి వెళ్తే దండేపల్లి మండలం నర్సాపూర్ గ్రామానికి చెందిన నరేశీడ్ల మహేందర్ (29) అనే నిందితుడు, గొల్లపల్లి పోలీస్ స్టేషన్ పరిధి కి చెందిన బాధితురాలిని గతంలో రహస్యంగా చిత్రీకరించిన వీడియోలను ఆధారంగా తీసుకొని ఆమెను బెదిరిస్తూ పలుమార్లు లైంగిక దాడికి పాల్పడడం జరిగింది. బాధితురాలు యొక్క వ్యక్తిగత గోప్యతను దుర్వినియోగం చేస్తానని సోషల్ మీడియాలో వీడియోలు విడుదల చేస్తానని నిందితుడు మహేందర్ బెదిరింపులకు పాల్పడుతూ ,పలుమార్లు లైంగిక దాడి చేయడం జరగింది. ఈ ఘటనలతో భయభ్రాంతులకు గురైన బాధితురాలు పోలీసులను ఆశ్రయించగా, గొల్లపల్లి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు దర్యాప్తు చేసిన సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బి. కోటేశ్వర్ సమగ్రంగా విచారణ నిర్వహించి నిందితుడిని అరెస్ట్ చేసి, పక్కా సాక్ష్యాధారాలతో కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు..ప్రాసిక్యూషన్ తరఫున అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ బిట్ల నర్సయ్య గారు వాదనలు వినిపించగా, కోర్టు సాక్ష్యాధారాలను పరిశీలించి నిందితుడు నరెడ్ల మహేందర్‌ను దోషిగా తేల్చి 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష,6600 జరిమాన విధించింది. ఈ సందర్బంగా ఎస్పి గారు మాట్లాడుతూ ... మహిళల భద్రతకు పోలీస్ శాఖ అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని మహిళలు మరియు విద్యార్థినులు తమపై జరిగే వేధింపులు, అన్యాయాల గురించి నిర్భయంగా ముందుకు వచ్చి పోలీసులకు ఫిర్యాదు చేస్తే నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. సమాజంలో నేరం చేసిన వారు ఎవరూ శిక్ష నుండి తప్పించుకొలేరని పోలిసులు మరియు ప్రాసిక్యూషన్ వారు వ్యూహంతో న్యాయ విచారణ మరియు న్యాయ నిరూపణ వేగవంతగా జరిపి కచ్చితంగా శిక్షలు పడేలా చేస్తారని సూచించారు. పై కేస్ లో నిందితునికి శిక్ష పడటం పడటం లో కృషి చేసిన పీపీ బిట్ల నర్సయ్య గారు, ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ ఇన్స్పెక్టర్ బి. కోటేశ్వర్,జమీా ఎస్.ఐ శ్రీకాంత్ , కోర్ట్ కానిస్టేబుల్ శ్రీధర్ మరియు జమీా కానిస్టేబుల్ రాజు, కిరణ్ లను జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐపిఎస్ గారు ప్రత్యేకంగా అభినందించారు.

### విదేశాల్లో ఎన్ఆర్ఐల అకస్మాత్తు

# హార్ట్ అటాక్ మరణాల పరంపర..



కారణమేంటి?

సాధారణంగా విదేశీ ఉద్యోగం అంటే మెరుగైన జీవనశైలిగా భావిస్తారు. అయితే, ఈ వరుస మరణాలు విదేశాల్లోని ఒత్తిడితో కూడిన జీవన విధానాన్ని మరోసారి చర్చకు తెచ్చాయి.

అమెరికా, కెనడా, యూఏఈ వంటి దేశాలలో స్థిరపడిన యువ భారతీయులు అకస్మాత్తుగా హార్ట్ అటాక్‌తో మరణిస్తున్న వరుస ఘటనలు స్వదేశంలోని వారి కుటుంబాల్లో తీవ్రమైన దిగ్భ్రాంతిని, ఆందోళనను కలిగిస్తున్నాయి. గత మూడు నెలల్లో చోటుచేసుకున్న ఈ విషాదాలు, విదేశాల్లో స్థిరపడిన యువ వృత్తి నిపుణుల భద్రత, ఒత్తిడితో కూడిన జీవనశైలిపై తీవ్ర ప్రశ్నలను లేవనెత్తుతున్నాయి.

యువ వయస్సులోనే హార్ట్ అటాక్‌తో ప్రాణాలు కోల్పోతున్న భారతీయుల పరంపర ఆందోళన కలిగిస్తోంది. ఆంధ్రప్రదేశ్‌లోని ఏలూరుకు చెందిన అభయ్ పత్నాల(32) అమెరికాలోని ఆర్కాన్సాస్‌లో హార్ట్ అటాక్‌తో మరణించారు. అతని ఆకస్మిక మరణం కుటుంబ సభ్యులను విషాదంలో ముంచెత్తింది, శవాన్ని భారత్‌కు తరలించేందుకు వారు ప్రభుత్వ సహాయాన్ని కోరుతున్నారు. విజయవాడకు చెందిన కార్తిక్(36) నెలరోజుల వ్యవధిలో కన్నుమూశారు. ఇటీవలే తండ్రిని కోల్పోయిన కార్తిక్ మరణం అతని చిన్న కుమార్తెకు, భార్యకు భరించలేని దుఃఖాన్ని మిగిల్చింది. హరిరాజ్ సుదేవన్ (37) యూఏఈలో ఆకస్మికంగా మరణించారు. కేరళకు చెందిన ఇంజనీర్ అయిన హరిరాజ్ అక్టోబరులో హృద్రోగంతో మరణించారు. రమన్‌దీప్ సింగ్ గిల్ (40) కెనడాలో కన్నుమూశారు. కెనడాలో వ్యాపారం నిర్వహిస్తున్న రమన్‌దీప్ సింగ్ గిల్ హార్ట్ అటాక్‌తో ప్రాణాలు కోల్పోయారు. సాయి కృష్ణ అల్లూరి (37) అమెరికాలో అసువులు బాసారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన సాయి కృష్ణ సెప్టెంబర్‌లో వర్జీనియాలో నడకకు వెళ్లిన సమయంలో హార్ట్ అటాక్‌తో మరణించారు. ప్రతీక్ పాండే (35), అమెరికాలో మరణించారు. ఇండోర్‌కు చెందిన ప్రతీక్ పాండే అమెరికాలోని మైక్రోసాఫ్ట్ కార్యాలయం వద్దే మృతిచెందాడు. ఈ మరణాల్లో చాలావరకు 30 నుండి 45 ఏళ్ల మధ్య వయస్సు గలవారివే కావడం ఆందోళన కలిగిస్తోంది.

ఒత్తిడి , లైఫ్ స్టైల్ : ఆందోళనకు దారితీస్తున్న కారణాలు

సాధారణంగా విదేశీ ఉద్యోగం అంటే మెరుగైన జీవనశైలిగా భావిస్తారు. అయితే, ఈ వరుస మరణాలు విదేశాల్లోని ఒత్తిడితో కూడిన జీవన విధానాన్ని మరోసారి చర్చకు తెచ్చాయి. ముఖ్యంగా ఐటీ రంగంలో పనిచేసే యువకులలో అధిక పని గంటలు, కఠినమైన డెడ్‌లైన్‌లు తీవ్రమైన మానసిక మరియు శారీరక ఒత్తిడికి దారితీస్తున్నాయి. మారిన పనివేళలు, నిద్ర లేకపోవడం, సరైన ఆహారం తీసుకోకపోవడం వంటి అంశాలు గుండె ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతున్నాయి. కుటుంబానికి దూరంగా ఉండటం వల్ల ఏర్పడే ఒంటరితనం, ఆర్థికపరమైన ఒత్తిళ్లు కూడా హృదయ సంబంధిత సమస్యలకు దోహదపడవచ్చు. వైద్య నిపుణులు కూడా ఈ వయస్సువారిలో గుండె సంబంధిత సమస్యలు పెరుగుతుండటం పట్ల ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.


ప్రభుత్వ స్పందన, అవగాహన అవసరం

ఈ ఆకస్మిక మరణాలు జరిగినప్పుడు కుటుంబాలు రెండు ప్రధాన సమస్యలను ఎదుర్కొంటున్నాయి. విదేశాల నుంచి భారత్‌కు శవాలను రప్పించడానికి అయ్యే అధిక ఖర్చులను భరించలేక కుటుంబాలు ప్రభుత్వ సహకారం కోసం ఎదురుచూస్తున్నాయి. విదేశాల్లో ఉన్న భారతీయుల ఆరోగ్యం, భద్రతపై ప్రభుత్వాలు, ఎంబసీలు దృష్టి సారించాలి.

నిపుణుల సూచనలు

పని ప్రదేశంలో ఒత్తిడిని తగ్గించుకోవడం, సమతుల్య ఆహారం, వ్యాయామం ఆవశ్యకతపై అవగాహన కల్పించాలి. యువకులు కూడా తరచుగా గుండె పరీక్షలు చేయించుకునేలా ప్రోత్సహించాలి. విదేశాల్లోని భారతీయ యువత తమ పని-జీవిత సమతుల్యత పై దృష్టి సారించి, ఒత్తిడిని తగ్గించుకోవడానికి ప్రాధాన్యత ఇవ్వడం అత్యంత అవసరం.

# అతిధివి....అతి చేయకు !



నీవు అతిధివి. ఈ భూమి మీద కొన్నాళ్ళ పాటు జీవించడానికి వచ్చిన అతిధివి. ఈ భూమి నీకు ముందూ ఉంది తరువాత ఉంది, అలాగే ప్రకృతి వనరులు అన్నీ కూడా ఉన్నాయి. వాటిని నీవు ఆస్వాదిస్తూ అనుభవిస్తూ నీకు ఇచ్చిన టైంలో హాయిగా గడిపేయాలి. అంతే తప్ప అతి చేయాలనుకోకు. నీవే శాశ్వతం అనుకుని విర్రవీగకు. నీ కంటే మొనగాళ్ళు, పోటు గాళ్ళు ఎంతో మంది ఈ భూమి మీదకు ఇలా వచ్చి అలా వెళ్ళిపోయారు. కాలం నిశ్శబ్దంగా వారిని సాగనంపింది. భూమి తనలో వారిని ఇముడ్చుకుంది. అలా యుగాలు జగాలు ఎన్నో గడచిపోయాక నీవు కూడా వారి మాదిరిగానే వచ్చారు, వారి లాగానే వచ్చావు. వారికీ నీకూ తేడా ఏమీ లేదు. రేపు నీ టైం అయిపోగానే కాలం ఇంతే నిశ్శబ్దంగా నిన్ను కూడా తనలో కలిపేసుకుంటుంది. కాళ్ళ కింద మట్టి శాశ్వత నిద్రకు కట్టెల పరుపు పరుస్తుంది. అంతటితో ఖేల్ ఖతం అవుతుంది.స్వార్ధంగా ఉండాలా : పుట్టడం గిట్టడం మధ్యలో చేయాల్సింది ఏమీ లేదా వైరాగ్యమేనా అని అనుకోవద్దు. ఈ భూమి మీద నీకో జీవితం వచ్చింది. దానిని నీకు చేతనైనంత వరకు అందంగా మార్చుకో. జీవించడమే గెలుపు అని తెలుసుకో. నీకు ఈ భూమి మీద ఇచ్చిన స్లాట్ లో నీవేంటో నిరూపించుకో. స్వార్ధంగా బతకడం అన్నది కాదు నిర్మాణాత్మకమైన స్వార్ధంగా జీవించడం తెలుసుకో. మరీ ఏవీ లేవు కావు అనుకోకుండా నీకు ఏమి కావాలో నిన్ను నమ్ముకున్న వారికి ఏమి కావాలో చూడు. అది నీ బాధ్యత. వాటి కోసమే తపించు. ఈ విధమైన పోరాటంలో నిజాయతీగా పరిశ్రమించు. నీవీ నీ కుటుంబమే జీవితం అని భావించవద్దు. నీ కుటుంబం బాధ్యతలు తీరాక సమాజం వైపు కూడా కాస్తా చూడు.సమాజంలో ఒకడివి : నీవు ముందు కుటుంబ సభ్యుడివి అయితే కావచ్చు. సమాజానికి కూడా ఒక బాధ్యత గలిగిన సభ్యుడివే అని మరవకు. అలా నీవు ఉన్న ప్రాంతానికి దేశానికి బద్ధుడిగా ఉండు. వీలైనంతగా మేలు చేయడానికి చూడు. కలలో కూడా హాని తలపెట్టడం అన్నది తలవకు. ముఖ్యంగా అందరి బాగు కోరుకో. అందులో నీవుండాలని భావించుకో. అపుడే నీవు పుట్టిన దానికీ నీవు నేర్చిన చదువుకు సాధించిన నైపుణ్యానికి పుణ్యం ధన్యం దక్కుతాయి. ఎలా ఉందో అలా : భూమి అందమైనది, ప్రకృతి ఇంకా గొప్పది. వాటిని కాపాడాల్సిన బాధ్యత నీదే. నీవు పుట్టినప్పుడు అవి ఎలా ఉండేవో తెలుసు కదా. వాటి వల్ల ఎంతో లబ్ది పొందావు కదా. మళ్ళీ వాటిని పాడుచేసి శాశ్వతం కాని నీ జీవితం కోసం మేడలు కోటలు కట్టుకోవడం అవసరమా. ప్రకృతి విధ్వంసం అన్నది అతి పెద్ద తప్పు, నీరు గాలి, భూమి ప్రకృతి ఇలా పంచ భూతాల మీద పగబట్టి మరీ హింస పెట్టి రేపు నీవు పోయాక వచ్చే కొత్త అతిధిల కోసం ఈ నేల మీద ఏమి మిగులుస్తున్నావు. ఈ భూమి ఇప్పటికే మనిషి మనుగడకు కుదరక ఇబ్బంది పడేలా చేస్తున్నారు కదా. మళ్ళీ మనుషులు జీవించేందుకు కొత్త గ్రహాలు ఏవైనా ఉన్నాయా అని పరిశోధన కూడా చేస్తున్నారు. అంటే ఎంతో విలువైన ఈ భూ గ్రహం మనిషి స్వార్ధానికి బలి అయిపోతోంది. ఆ మిగిలిన గ్రహాలు అయినా సవ్యంగా ఉండనీయరాదా అని ప్రకృతి మాత మొత్తుకుంటోంది, అది నీ చెవులకు వినబడదాఈ భూమి మీద మనిషి ఒక్కడే లేదు, ఎనభై నాలుగు లక్షల జీవ రాశు లు ఉన్నాయి. చెట్లూ చేమా ఉన్నాయి. నదులూ జల వనరులూ ఉన్నాయి. ఇలా ప్రకృతిలో కలసి ఆ ఆసరాతో జీవిస్తూ ఎన్నో ఉన్నాయి. మరెన్నో ఆధారపడి ఉన్నాయి. మెదడు ఉంది కదా అని తెలివి ఉంది కదా అని నీ తెలివి తేటలతో సర్వ నాశనం చేస్తాను అంటే వాటి గతేంటి, ఇతర జీవరాశులు ఏమి పాపం చేశాయన్నది ఆలోచిస్తున్నావా. ఈ భూమి మీద మనిషికి ఎంత హక్కు ఉందో ఇతర జీవులకూ ఉంది కదా. ఈ సూక్ష్మం ఎలా గ్రహించలేకపోయారు. మరి నిన్ను వివేకవంతుడని ఎలా అనుకోవాలి. చుట్టు పక్కల చూడకుండా ఏ మాత్రం పట్టింపు లేకుండా భూమి లోపలా పైనా ఆకాశం దాకా అంతా దోచేస్తూ పోతే రేపు నీవు ఎలాగూ ఈ భూమి మీద ఉండవు, అది వేయి శాతం గ్యారంటీ. మరి నీతోనే ఈ భూమి ప్రకృతి కూడా పోవాలనా. ఇకనైనా ఆపు నీ స్వార్ధ రాక్ష విన్యాసం. అతిధిని అని సదా మనసులో తలచుకో. ఎపుడైనా ఈ జాగాని ఖాళీ చేసి వెళ్ళిపోవాలని ఎప్పటికీ గుర్తు పెట్టుకో. స్వార్ధం కాస్తా తగ్గించుకో. అందరి కోసం ఆలోచించు. అపుడు దేవుడు గుడి వైపు వెళ్ళాల్సినది లేదు, దేవుడి పటాలకు మొక్కాల్సిన అవసరమూ లేదు, మనిషిగా నీవే మహోన్నతుడిగా ఉంటావు. ఇలా వచ్చిన అతిధులు అందరూ ఆలోచిస్తే ఈ ప్రకృతే నిన్ని దీవిస్తుంది.

# సంపన్నుల సంపద ఎలా పెరుగుతుందో చెప్పిన రిపోర్టు

ఎవరెన్నిచెప్పినా డబ్బులున్నోడికి మరిన్ని డబ్బులు.. కష్టాలున్నోడికి కష్టాలు కలిసి కట్టుగా వచ్చి పడుతుంటాయి. ఫైనాన్స్ విషయంలో మిగిలిన వారి సంగతి ఎలా ఉన్నా.. సంపన్నుల మాటేమిటి? సంపన్నుల తమ పెట్టుబడులు దేని మీద పెడతారు? వారి ఆస్తుల లెక్కలు ఎలా ఉంటాయి? తమ సంపదను మరింత పెంచుకోవటానికి వారేం చేస్తుంటారు? లాంటి ఎన్నో ఆసక్తికర అంశాల్ని ప్రముఖ స్థిరాస్తి కన్సల్టెంట్ నైట్ ఫ్రాంక్ ఒక నివేదికను సిద్ధం చేసింది. అందులో ఆసక్తికర అంశాల్ని పేర్కొంది. సంపాదించే డబ్బుల్లో కొంత భాగాన్ని పొదుపు చేయటం అందరూ చేసే పని అయినప్పటికీ.. ఇందులో మధ్యతరగతి వారితో పోలిస్తే సంపన్నుల తీరు కాస్త భిన్నంగా ఉంటుంది. ఈ వివరాల్ని తాజా రిపోర్టు వెల్లడించింది. దేశంలోని అల్ట్రా హై నెట్ వర్త్ ఇండివిడ్యువల్స్ కు సంబంధించి.. వారి పెట్టుబడుల లెక్కలే వేరుగా ఉంటాయని తేల్చారు. ఇంతకూ వీరిని ఏ ప్రాతిపదికన తీసుకున్నారన్న విషయంలోకి వెళితే.. దాదాపు రూ.250 కోట్లు.. అంతకంటే ఎక్కువగా నికర విలువ కలిగిన ఆస్తులన్న వ్యక్తుల్ని పరిశీలించారు. వారు తమ సంపదలో 32 శాతం మొత్తాన్ని స్థిరాస్తి పైనే పెట్టుబడులు పెడుతున్నారు. ఝాశ్రీంశీ =ఖుం - అంగు ఆర్భాటాలు వద్దు.. ఫ్యూచరే ముఖ్యం! సగటున ఒక్కో సంపన్నుడు 2.57 ఇళ్లను కలిగి ఉన్నట్లుగా గుర్తించారు. ఆసక్తికరమైన అంశం ఏమంటే.. తమకు అదనంగా ఉన్న ఇళ్లను 2023లో 28 శాతం మంది సంపన్నులు అద్దెకు ఇచ్చినట్లుగా గుర్తించారు. 2024లో 12 శాతం సంపన్నులు కొత్త ఇంటిని కొనుగోలు చేశారు. ఇంతే మంది గత ఏడాదిలోనూ కొత్త ఇంటిని తీసుకోవటం గమనార్హం. ప్రపంచంలోని టాప్ 10 విలాసవంతమైన ఇళ్ల మార్కెట్లలో ముంబయి చోటు సంపాదించింది. ఈ జాబితాలో మొదటి స్థానంలో మనీలా ఉండగా.. తర్వాతి స్థానంలో దుబాయ్ ఉంది. తర్వాతి స్థానాల్లో బహమాస్.. అల్గేర్వ్.. కేప్ టైన్ లు ఉన్నాయి. 2022లో ఢిల్లీ 77వ ర్యాంకులో ఉండగా.. తాజాగా 37వ స్థానానికి చేరుకుంది. బెంగళూరు నగరం సైతం 63వ స్థానం నుంచి 59కు చేరుకుంది. అమెరికాలో పోలిస్తే ఆసియా పసిఫిక్ బలంగా ఉందన్న విషయాన్ని పేర్కొన్నారు.రానున్న ఐదేళ్లలో 50 శాతం సంపన్నులు పెరుగుతారని నివేదిక అంచనా వేసింది. గత ఏడాది 13,263 మంది సంపన్నులు ఉంటే.. అంతర్జాతీయంగా 6.26 లక్షల మంది ఉన్నారు. 2022తో పోలిస్తే దేశంలోని సంపన్నుల సంఖ్య 2023 నాటికి పెరిగింది. 2022తో పోలిస్తే 2023లో 6 శాతం భారత్ లో సంపన్నుల సంఖ్య పెరగ్గా.. రానున్న ఐదేళ్లలో అంటే 2028 నాటికి వీరి సంఖ్య 50.1 శాతం పెరుగుతుందన్న అంచనాల్ని నైట్ ఫ్రాంక్ వేసింది. 2024లో తమ సంపద పెరుగుతుందని సంపన్నుల్లో 90 శాతం మంది భావిస్తున్నట్లు ష్ట?కొంది. సంపన్నుల సంఖ్య వృద్ధిలో తుర్కియే 9.7 శాతంతో అగ్రస్థానంలో ఉండగా.. ఆ తర్వాత అమెరికా 7.9 శాతం.. భారత్ 6.1 శాతం.. దక్షిణ కొరియా 5.6 శాతం.. స్విట్జర్లాండ్ 5.2 శాతం ఉన్నట్లుగా పేర్కొంది. అంతర్జాతీయంగా చూస్తే వచ్చే ఐదేళ్లలో 28.1 శాతం పెరుగుదల ఉంటుందని అంచనా వేసింది. ఝాశ్రీంశీ =ఖుం - స్పెర్మ్ క్వాలిటీ పై ఆసక్తికర రిపోర్ట్: వేసవి అపోహలకే చెక్! సంపన్నులు తమ పెట్టుబడులు పెట్టే అంశాల్లో 17 శాతం విలాస వస్తువులపై వెచ్చిస్తున్నారని.. వాచీలు..కళాఖండాలు.. ఆభరణాలపై ఖర్చు చేస్తున్నట్లు పేర్కొంది. క్లాసిక్ కార్లు.. లగ్జరీ హ్యాండ్ బాగ్ లు.. వైన్.. అరుదుగా లభించే విస్కీ.. ఫర్నీచర్.. వజ్రాలు.. నాణేలు ఈ జాబితాలో ఉన్నాయి. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ట్రెండ్ చూస్తే విలాస వాచీలు మొదటి స్థానంలో ఉంటే.. క్లాసిక్ కార్లు రెండో స్థానంలో ఉన్నట్లుగా పేర్కొన్నారు.

# జెన్ జెడ్ యువతకు ఏమైంది?




## ప్రపంచవ్యాప్తంగా జెనరేషన్ జెడ్ యువత

12 నుంచి 28 ఏళ్ల వయస్సు వారు)లో అసంతృప్తి పెరిగిపోతోంది.ప్రపంచవ్యాప్తంగా జెనరేషన్ జెడ్ యువత 12 నుంచి 28 ఏళ్ల వయస్సు వారు)లో అసంతృప్తి పెరిగిపోతోంది. మధ్య వయసు వారి కంటే ఎక్కువగా నిరాశ, ఆందోళనలను అనుభవిస్తున్నారని ఇటీవల నిర్వహించిన అధ్యయనాలు వెల్లడించాయి. గతంలో "మధ్య వయసు సంక్షోభం" అనే భావన బలంగా ఉండేది. కానీ ఇప్పుడు జెన్‌జెడ్ యువతరం తమ యవ్వనంలోనే తీవ్రమైన మానసిక ఒత్తిడిని ఎదుర్కొంటున్నారని పరిశోధకులు గుర్తించారు. - మానసిక ఆరోగ్య సంక్షోభం:

"స్కీ స్లోప్" మోడల్‌తో ఈ పరిస్థితిని పోల్చుతున్నారు. అంటే గత తరాలు యవ్వనంలో ఉత్సాహంగా ఉండి, మధ్య వయసులో నిరాశకు లోనయ్యేవారు. కానీ జెన్‌జెడ్ యువత మాత్రం యవ్వనంలోనే తీవ్రమైన ఒత్తిడిని అనుభవిస్తున్నారు. వయసు పెరిగే కొద్దీ ఈ పరిస్థితి కాస్త మెరుగుపడే అవకాశం ఉందని పరిశోధకులు అంచనా వేస్తున్నారు. అమెరికాలోని జణజ గణాంకాలు కూడా ఈ మార్పును స్పష్టం చేస్తున్నాయి. 1993లో యువకులలో కేవలం 2.5% మందికి మాత్రమే మానసిక ఆరోగ్య సమస్యలు ఉండగా.. 2023 నాటికి అది 6.6%కి పెరిగింది. అదే సమయంలో యువతులలో ఈ శాతం 3.2% నుంచి 9.3%కి చేరింది. ఝాశ్రీంశీ =ఖుం - అంగు ఆర్భాటాలు వద్దు.. ఫ్యూచరే ముఖ్యం! - జెన్‌జెడ్ ఎదుర్కొంటున్న ప్రత్యేక సవాళ్లు 2023లో గ్యాలప్ నిర్వహించిన ఒక సర్వేలో కేవలం 15% మంది జెన్‌జెడ్ యువత మాత్రమే తమ మానసిక ఆరోగ్యం "అత్యుత్తమం"గా ఉందని చెప్పారు. దీనికి ప్రధాన కారణాలుగా నిపుణులు కింది అంశాలను పేర్కొంటున్నారు. జెన్‌జెడ్ యువత సోషల్ మీడియా యుగంలో పుట్టి పెరిగిన తొలి తరం. ఇక్కడ నిరంతరం ఇతరులతో పోల్చుకోవడం, ఆన్‌లైన్ ట్రోలింగ్, సైబర్‌బుల్లింగ్ వంటివి వారి మానసిక ఆరోగ్యంపై తీవ్రమైన ప్రభావం చూపుతున్నాయి. కరోనా లాక్‌డౌన్‌ల వల్ల ఈ తరం తమ కీలకమైన అభివృద్ధి దశలను కోల్పోయారు. పాఠశాలలకు, కళాశాలలకు దూరంగా ఉండటం, సామాజిక పరిచయాలు తగ్గిపోవడంతో ఒంటరితనం, ఆందోళన పెరిగాయి. వ్యక్తిగత అప్పులు, ఉద్యోగ భద్రత లేకపోవడం వంటి ఆర్థిక సమస్యలు కూడా వారిలో నిరాశను పెంచుతున్నాయి. స్మార్ట్‌ఫోన్, మానసిక ఆరోగ్యం పరిశోధకుడు అలెక్స్ బ్రైసన్ ప్రకారం.. స్క్రీన్ వాడకం మానసిక ఆరోగ్య సమస్యలకు కేవలం సంబంధం మాత్రమే కాదు.. కొంతవరకు ప్రత్యక్ష కారణం కూడా. మరో పరిశోధకుడు డేవిడ్ జి. బ్లాంచ్‌ఫ్లవర్ ఈ పరిస్థితిని "ప్రపంచవ్యాప్త సంక్షోభం"గా అభివర్ణించారు. పాఠశాలల్లో ఫోన్‌లను నిషేధించడం, వ్యక్తిగత సామాజిక సంబంధాలను పెంచుకోవడం వంటి చర్యలు తీసుకోవడం అవసరమని ఆయన సూచించారు. - ఎవరు జెన్‌జెడ్? జెనరేషన్ జెడ్ అంటే 1997 నుంచి 2012 మధ్య జన్మించిన యువత. వీరు సాంకేతికంగా చాలా తెలివైనవారైనా, అధిక స్క్రీన్ టైమ్ కారణంగా వారి సామాజిక జీవనం, అలవాట్లు, మానసిక ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావాలు పడుతున్నాయి. మొత్తంగా జెన్‌జెడ్ యువత ఆనందాన్ని కనుగొనడంలో గత తరాల కంటే ఎక్కువ కష్టాలను ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను గుర్తించి, వారి మానసిక ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వడం సమాజంలో అందరి బాధ్యత.

## టాటూలకు సంబంధించి ఆసక్తికర విషయం!

ఇందులో భాగంగా టాటూలు వేయించుకున్న నలుగురిలో ఒక్కరు ఆ విషయంపై విచారం వ్యక్తం చేస్తున్నారని పీటీఐ వార్తాసంస్థ వెల్లడించింది. చాలా మంది టాటూలు వేయించుకుకోవడాన్ని ఇష్టపడుతుంటారు. మరికొంతమదైతే రెగ్యులర్ గా కొత్త కొత్త టాటూలను వేయించుకుంటూ ఉంటారు. ఈ క్రమంలో కొంతమంది పేరెంట్స్ పేర్లు రాయించుకుంటే.. మరికొంతమంది ప్రియుడు, ప్రియురాలి పేర్లు రాయించుకుంటూ ఉంటారు. ఇంకొంత మంది పిల్లల పేర్లు, దేవుళ్ల బొమ్మలతో టాటూలు వేయించుకుంటుంటారు. ఈ క్రమంలో టాటూల గురించి ఒక ఆసక్తికరమైన విషయం వెలుగులోకి వచ్చింది. అవును... టాటూలంటే కొంతమంది పిచ్చి ఇష్టం ఉంటుందన్న సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా



కొంతమంది పైకి బహిరంగంగా కనిపించే చోట టాటూలు వేయించుకుంటే.. కొంతమంది బయటకు కనిపించకుండా వేయించుకుంటారు. ఈ క్రమంలో చాలా మంది రెగ్యులర్ గా వాటిని మారుస్తుంటారు. మరికొంతమంది వేయించుకున్న టాటూలను కొంతకాలానికి తీసేయాలని అనుకుంటూ ఉంటారు. దీనికోసం టాటూలను రిమూవ్ చేసే క్లీనిక్కులకు వెళుంటారు. ఈ సమయంలో వారి సంఖ్య పెరుగుతుందని తెలుస్తుంది.

వాస్తవానికి కొంతమంది చాలా ఇంట్రస్ట్ తో టాటూలు వేయించుకుంటే.. మరికొంతమంది మాత్రం ఎమోషన్ లో వేయించేసుకుంటారు. దీంతో కొంతకాలానికి వాటిని తొలగించాలని భావిస్తుంటారు. ఎమోషన్ లో నిర్ణయం తీసుకుని వేయించుకున్నంత సులువుగా వాటిని రిమూవ్ చేసుకోలేకపోతున్నామని విచారం వ్యక్తం చేస్తుంటారు. ఈ సమయంలో ఇలా టాటూలు వేయించుకున్న వారిలో కనీసం నలుగురిలో ఒక్కరు ఆ విషయంపై విచారం వ్యక్తం చేస్తున్నారంట. ఇందులో భాగంగా టాటూలు వేయించుకున్న నలుగురిలో ఒక్కరు ఆ విషయంపై విచారం వ్యక్తం చేస్తున్నారని పీటీఐ వార్తాసంస్థ వెల్లడించింది. ఈ క్రమంలోనే వాటిని తొలగించుకునేందుకు.. బెస్ట్ టాటూ క్లీనిక్స్ అంటూ గూగుల్ లో సెర్చ్ చేస్తున్నారని తెలిపింది. కాగా... టాటూలను తొలగించుకునే విషయంలో అనుభవజ్ఞులైన వారినే సంప్రదించాలని చెబుతారు. టాటూలను తొలగించే ప్రక్రియ లేజర్ ద్వారా ఉండటం వల్ల.. చర్మ పొర సున్నితత్వాన్ని దృష్టిలో పెట్టుకుని ఆ పని చేస్తారు. పైగా ఈ ప్రక్రియ ఒక సెషన్ లో పూర్తయ్యేది కాదని అంటారు. ఇంక్, ఆర్ట్ స్టైల్, టాటూ సైజ్ మొదలైన విషయాలపై ఈ సెషన్స్ ఆధారపడి ఉంటాయి.

# హెల్త్


## ఒత్తిడిపై పైచేయి సాధించాలి



ఆత్మహత్య చేసుకోవడం అంటే చనిపోవాలని కోరుకోవడం కాదు.. లోపల ఉన్న బాధను అణచివేయడం అనే మాట మనిషికి ఆక్సిజన్. భూమిపై జీవించడమనే అసాధారణమైన ధైర్యసాహసంలో దాగొనే అత్యంత విలువైన కాలాన్ని అమృతయమం చేసుకొనే తరం. నేటి రోజుల్లో మానసిక బలహీనతతో ఊగిసలాడుతున్న ఓ బలహీన క్షణం లో ఆత్మహత్యల వైపు ప్రయాణం చేయడం ఓ విషాద పరిణామం. కఠిక పేదరికం నుండి కోటీశ్వరుడు వరకు,నిరక్షరాస్యుడి నుండి విజ్ఞానవేత్త వరకు, సామాన్యుడి నుండి సెలబ్రిటీల వరకు ఈ మానసిక ఒత్తిడిలో తలొగ్గి బలవన్మరణాలకు పాల్పడటం వెనుక జరుగుతున్న మానసిక తంతు నేటి సమాజం తనకు తానుగా చేసుకుంటున్న ఆత్మహత్యా సదృశం. ఇటీవల హైదరాబాద్‌కు చెందిన విజయారెడ్డి అనే ఐటి ఉద్యోగిని తన ఇద్దరు పిల్లలతో ఒంటరితనమనే డిప్రెషన్‌తో రైలుకు ఎదురెళ్లి మృత్యువును కౌగిలించుకొంది. ఎంతటి విషాదం. మాతృమూర్తే తనతోపాటు తన పిల్లలకు రాసిన మరణ శాసనం ఎందరి హృదయాలను కలచివేసింది. విజయారెడ్డి ఉన్నతంగా చదువుకొంది. తన కాళ్ల మీద తాను నిలబడి ఒకవైపు టీమ్ మేనేజర్‌గా పనిచేస్తూ, మరోవైపు గృహిణిగా, మాతృమూర్తిగా గడుపుతున్న జీవితానికి తనకు తానుగా రాసిన మరణ శాసనానికి ఏ చదువు అక్కరకు వచ్చింది..? భర్త దూరంగా ఉండటం, ఒంటరితనమనే భయం, తాను లేకపోతే పిల్లల భవిష్యత్‌లో బతకలేరనే ఆందోళనా..? మరే ఇతర కారణాలో తెలియదుగానీ.. పదిమందికి ఆదర్శప్రాయంగా నిలబడాల్సిన విజయారెడ్డి జీవితం అర్థంతరంగా ముగిసిపోయింది. తన ఇద్దరి పిల్లల జీవితాలను ముగించేసింది. అతిచిన్న వయస్సులో వ్యాపార రంగంలో కోట్లకు పడగలెత్తి 36 సంవత్సరాల వయస్సుకే సొంత విమానం, 12 రోల్స్ రాయిస్ కార్లతో సహ వందల ఎకరాలకు యజమానియైన బెంగళూరుకు చెందిన సిజె రాయ్ ఒత్తిడి తట్టుకోలేక చివరికి గన్‌తో కాల్చుకొని సగం జీవితం కూడా నిండకముందే ఆత్మహత్యకు పాల్పడటం ఇటీవల కాలంలో సంచలనం కలిగించింది. వ్యాపారంలో ఆటుపోటులకు తట్టుకొని ఎదిగిన క్రమంగానీ, ధనంగానీ, విలాసవంతమైన జీవితం గానీ అతని ఆత్మహత్యను ఆపలేకపోవడానికి కారణాలేంటి..? మానసిక బలహీనతనే నిరాశ ముందు మనిషి ఓడిపోవడం విషాదకర పరిణామం. ఆత్మహత్య ఆలోచనలకు మానసిక సమస్యలతోపాటు అనారోగ్యం, ప్రేమ, కుటుంబ, వైవాహిక, ఆర్థిక, మత్తు పదార్థాల వినియోగం, ఒంటరితనం ప్రధాన కారణాలుగా కనిపిస్తున్నాయి. మన దేశంలో ప్రధానంగా యువతతో పాటు 45 సంవత్సరాలు లోపు ఉన్నవారు అత్యధికంగా ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని గణాంకాలు చెబుతున్నాయి. విద్యార్థులల్లో పరీక్షల ఆందోళన, ఒత్తిడి, ప్రేమ వ్యవహారాలు,రైతులకు వ్యవసాయంలో తగులుతున్న ఎదురు దెబ్బలు, మహిళల్లో గృహహింస ఎక్కువ శాతం బలవన్మరణాలకు కారణమవుతున్నది. 2019 సంవత్సరంలో గత 25 సంవత్సరాల కాలంలో జరగనన్ని ఆత్మహత్యలు విద్యార్థులు విషయంలో జరిగాయి. అత్యధికంగా 10,335 మంది విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడ్డారు. ప్రపంచ ఆరోగ్యసంస్థ (డబ్ల్యుహెచ్ఓ) ఇటీవల విడుదల చేసిన నివేదిక ప్రకారం ప్రపంచ వ్యాప్తంగా 100 కోట్లమంది మానసిక సమస్యలతో బాధపడుతున్నట్లు అంచనా వేసింది. యువత మరణాలకు అత్యధికంగా ఆత్మహత్యలే కారణమని, చనిపోవడానికి ముందు ప్రతి ఒక్కరూ కనీసం 20 సార్లు ఆత్మహత్యాయత్నం చేస్తున్నారని నివేదిక చెబుతుంది. ప్రతి 150 మందిలో ఒకరు వరుసగా స్కిజోఫ్రినియా, బైపోలార్ డిజార్డర్లతో బాధపడుతున్నారు. మానసిక బాధితులకు మెరుగైన చికిత్స, కౌన్సిలింగ్ చేసేందుకు ప్రభుత్వాలు మరింతగా గట్టి ప్రయత్నాలు చేయాల్సిన అవసరం ఉంది. ముఖ్యంగా విద్యార్థులు, రైతులు, మహిళలకు సహాయం చేయడానికి మానసిక స్థితిలో మెరుగైన మార్పులు చేయడానికి హెల్ఫ్ లైన్‌లు, మనస్తత్వ శాస్త్ర వైద్యులు సంఖ్యను పెంచాల్సిన అవసరం ఉంది. ఆయుష్మాన్ భారత్ కార్యక్రమం కింద చేపడుతున్న కార్యక్రమాలకు విస్తృత ప్రచారం కల్పించాలి. అన్ని దేశాలు తమ ఆరోగ్య బడ్జెట్‌లో మానసిక ఆరోగ్యం కోసం మరిన్ని నిధులను కేటాయించాలి. సగటున లక్షమంది మానసిక అనారోగ్య బాధితులకు 13 మంది మాత్రమే వాలంటీర్లు ఉన్నారు. ఈ పరిస్థితులను మార్చాల్సిన అవసరం ఉందని డబ్ల్యుహెచ్ఓ సూచిస్తుంది. మానసిక సమస్యలతో ఉన్నవారికి ప్రభుత్వాలు ఇచ్చే చేదోడు కంటే వారివారి కుటుంబాలు, చుట్టుపక్కల ఉన్నసమాజం ఇచ్చే మనోధైర్యం, పెంపొందించే ఆత్మస్థైర్యమే అన్నిటికంటే మనిషి శ్వాసను నిలబెట్టే ఆక్సిజన్. ఆత్మహత్య చేసుకోవాలనే చివరి అంచువరకు వెళ్లిన వారు ఒక్కసారి కుటుంబం, స్నేహితులు, తమను నిలబెట్టగలిగే వైద్యుల చేదోడు కోసం ఒక్క క్షణం ఆలోచన చేస్తే జీవితం ఎంతటి అద్భుతమైన కాలాన్ని పరిచయం చేస్తుందో జోనాథన్ అనే ఒక యువకుడి మాటల్లో.. నేను ఆఫీసుకు తిరిగి కారులో వెళుతుండగా.. నిటారుగా ఉన్న కొండపైకి కారులో వెళుతుండగా, నేను బ్రేక్ నుండి నా కాలుతీసివేస్తే ఎదురుగా వస్తున్న ట్రాఫిక్‌లోకి దూసుకెళ్లి ఆత్మహత్య చేసుకోగలను అని అనుకున్నా.. పరిస్థితి విషమంగా ఉందని అర్థమైంది. ఒక్క క్షణం ఆలోచించా.. ఆఫీస్‌కు తిరిగి వెళ్లడానికి బదులుగా నేను ఎడమవైపు తిరిగి ఆసుపత్రికి వెళ్లాను. అంతే నా జీవితంలో కోలుకునే ప్రయాణంలో కీలమైన దశలు అద్భుతంగా కొనసాగుతున్నాయి.

## ఎక్కువ టైం కూర్చుంటే..

### - మీ శరీరంకు రహస్య ప్రమాదం ఏమిటో తెలుసా?!



ఎక్కువసేపు కూర్చునే వారు ఆరోగ్య సమస్యలకు గురి అవుతారు. పరిశోధనల ప్రకారం.. రోజుకు 12 గంటలకు పైగా కూర్చున్నవారికి గుండె సంబంధిత సమస్యలు వచ్చే అవకాశం. మరణానికి రిస్క్ రెండు రెట్లు పెరుగుతుంది. కదలికలు లేకపోవడం వలన రక్తంలోని చక్కెర, కొవ్వు స్థాయిలు పెరుగుతాయి, ఫలితంగా గుండెపై ఒత్తిడి కూడా ఎక్కువ అవుతుంది.సుదీర్ఘంగా కూర్చోవడం, శారీరక శ్రమ లేకపోవడం గుండె సమస్యలు, రక్తనాళాల సమస్యలు, మరణానికి కూడా కారణం కావచ్చు. ఒక అధ్యయనంలో ఛాతీ నొప్పితో ఆసుపత్రిలో చేరిన 609 మంది రోగులను పరిశీలించినప్పుడు, వారిలో రోజుకు 12 గంటల కంటే ఎక్కువ కూర్చున్నవారికి, ఒక సంవత్సరం లోపు గుండె సమస్యలు వచ్చే అవకాశం రెండింతలుగా ఉంది. 09 గంటలు కూర్చున్నవారితో పోలిస్తే.. అంతకంటే ఎక్కువ సమయం కూర్చున్నవారికి ఆరోగ్య సమస్యలు ఎక్కువగా ఉన్నాయి.

**కదలికల వల్ల లాభం**

చిన్న చిన్న కదలికలు కూడా గుండె ఆరోగ్యానికి చాలా ఉపయోగకరంగా ఉంటాయి. రోజుకు 30 నిమిషాల వేగంగా నడక లేదా రన్నింగ్ ? గుండె సమస్యలు 62% వరకు తగ్గుతాయి. 30 నిమిషాలు కూర్చుని ఉండటం బదులు నడక లేదా ఇంటి పనులు చేయడం వల్ల గుండెపోటు/మరణం 50% తగ్గుతుంది. 30 నిమిషాలు కూర్చోవడం బదులు పడుకోవడం వల్ల గుండె సమస్యలు 14% వరకు తగ్గుతాయి.ప్రతి సంవత్సరం, ప్రపంచవ్యాప్తంగా సుమారు 90 లక్షల మంది ఛాతీ నొప్పితో ఆసుపత్రిలో చేరుతున్నారు. ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయిన తర్వాత కూడా ఛాతీ నొప్పి ఉంటే, అది గుండె సమస్యకు సంకేతం కావచ్చు.వ్యాయామం చేయడం కష్టంగా అనిపించేవారు.. చిన్న చిన్న కదలికలు చేయడం కూడా ఆరోగ్యానికి చాలా మంచివి. శరీర కదలికలు చక్కెర, కొవ్వు స్థాయిలను నియంత్రిస్తాయి. రక్తనాళాలను ఆరోగ్యంగా ఉంచుతాయి, గుండెను బలంగా చేస్తాయి.మొత్తంగా చెప్పాలంటే చాలా సమయంపాటు కూర్చోకండి. రోజూ చిన్న కదలికలు చేయండి. చిన్న నడకలు, పనులు, వ్యాయామాలు గుండె, రక్తనాళాలు, శరీర ఆరోగ్యం కోసం అత్యంత ముఖ్యమేనని ఆరోగ్య నిపుణులు కూడా చెబుతున్నారు.

# బిజినెస్

## పెట్రోల్ ధరలపై బిగ్ షాకింగ్ న్యూస్..

- ఒకేసారి రూ.5.30 పెంపు..
- సిటీల వారీగా కొత్త ధరలు ఇవే..



దేశంలో పెట్రోల్, డీజిల్ పెరిగాయి. ప్రముఖ ప్రైవేట్ ఇంధన వ్యాపార సంస్థ అయిన నయారా ఎనర్జీ ధరలను గురువారం పెంచింది. నేటి నుంచే ఈ పెంపు అమల్లోకి తెస్తున్నట్లు ప్రకటించింది. లీటర్ పెట్రోల్‌పై రూ.5, డీజిల్‌పై రూ.3 పెంచగా.. ఇరాన్-ఇజ్రాయెల్ యుద్ధం క్రమంలో అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు పెరగడంతో ధరలను పెంచాల్సి వచ్చినట్లు నయారా సంస్థ ప్రకటించింది. దేశవ్యాప్తంగా 1,02,7 ఫిల్లింగ్ స్టేషన్లు ఉండగా.. నయారా సంస్థ 6,967 స్టేషన్లను నిర్వహిస్తోందిదేశంలో పెట్రోల్, డీజిల్ పెరిగాయి. ప్రముఖ ప్రైవేట్ ఇంధన వ్యాపార సంస్థ అయిన నయారా ఎనర్జీ ధరలను గురువారం పెంచింది. నేటి నుంచే ఈ పెంపు అమల్లోకి తెస్తున్నట్లు ప్రకటించింది. లీటర్ పెట్రోల్‌పై రూ.5, డీజిల్‌పై రూ.3 పెంచగా.. ఇరాన్-ఇజ్రాయెల్ యుద్ధం క్రమంలో అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు పెరగడంతో ధరలను పెంచాల్సి వచ్చినట్లు నయారా సంస్థ ప్రకటించింది. దేశవ్యాప్తంగా 1,02,7 ఫిల్లింగ్ స్టేషన్లు ఉండగా.. నయారా సంస్థ 6,967 స్టేషన్లను నిర్వహిస్తోంది సేకరణ, సరఫరా ఖర్చులు పెరుగుతుండటంతో సంస్థపై భారం పడుతోంది. దీంతో ప్రజలకు ఖర్చులను బదిలీ చేసేందుకు ఈ నిర్ణయం తీసుకుంది. అయితే రాష్ట్రాల పన్నులు,వ్యాట్‌ను బట్టి పెట్రోల్, డీజిల్ ధరలు అనేవి మారుతూ ఉంటాయి. దీంతో నయారా సంస్థ ప్రకటన తర్వాత ఆ బంక్‌ల్లో ఏయే సిటీలలో ఎంతవరకు పెరిగాయో చూద్దాం.ఈ పెంపు తర్వాత హైదరాబాద్‌లోని నయారా పెట్రోల్ బంకుల్లో లీటర్ పెట్రోల్ ధర రూ.107.46కి చేరుకుంది. ఇక ముంబై, కోల్ కత్తాలో ధరలు రూ.100 దాటాయి. కొన్ని సిటీల్లో రూ.5.30 వరకు పెరిగాయి. ఇక హైదరాబాద్‌లో డీజిల్ ధర రూ.95.70గా ఉంది. దేశంలో అత్యధిక ధరలు హైదరాబాద్‌లోనే ఉన్నాయి. టైర్-1 నగరాల్లో హైదరాబాద్ తొలి స్థానంలో ఉంది.కోల్‌కత్తాలో లీటల్ పెట్రోల్ రూ.105.41, ముంబైలో రూ.103.54, బెంగళూరు రూ.102.92, భువనేశ్వర్‌లో రూ.101.19, చెన్నై రూ.100.80, గురుగ్రామ్ రూ.95.57, నోయిడా రూ.95.16, ఢిల్లీ రూ.94.77, చండీఘడ్ రూ.94.30కి చేరుకుంది.ఇక భువనేశ్వర్‌లో డీజిల్ రూ.92.77, చెన్నైలో రూ.92.39, కోల్‌కత్తాలో రూ.92.02, బెంగళూరులో రూ.90.99, ముంబైలో రూ.90.03, నోయిడాలో రూ.88.31, గుర్గావ్‌లో రూ.88.03, ఢిల్లీలో రూ.87.67, చండీగఢ్‌లో రూ.82.45గా ఉంది. ఇంధన ధరలపై నియంత్రణ లేదని, చమురు సంస్థలే స్వతంత్రంగా నిర్వహిస్తున్నాయని కేంద్రం తెలిపింది.

## ఈ ఒక్క యాప్‌తో 2,400 ప్రభుత్వ సేవలు పొందొచ్చు..




కేంద్ర ప్రభుత్వం దేశంలోని ప్రజలందరికీ డిజిటల్ విధానంలో సర్వీసులు అందించేందుకు ఉమాంగ్ అనే యాప్‌ను గతంలో తెచ్చింది. ఈ యాప్‌ను మరింత విస్తరిస్తున్న కేంద్రం.. ఎప్పటికప్పుడు కొత్త సర్వీసులను ప్రవేశపెడుతోంది. ఈ యాప్ ద్వారా ఇంటి వద్ద నుంచే ప్రజలు తమ మొబైల్ ద్వారా నిమిషాల్లోనే ప్రభుత్వ సేవలు పొందవచ్చు. ఈ యాప్ ఒక్కటి మొబైల్‌లో ఉంటే 2,400కిపైగా ప్రభుత్వ సేవలను పొందవచ్చు. ప్రభుత్వ కార్యాలయలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా ఇంటి వద్ద నుంచే సేవలు పొందవచ్చు. ఫిబ్రవరి 2026 నాటికి 737 కోట్ల లావాదేవీలు ఇందులో జరగ్గా.. 2017లో ఉమాంగ్ 3.9 కోట్ల లాదాదేవీలను నమోదు చేసింది.

**ఉమాంగ్ యాప్ ఎందుకు..?**

ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లి అక్కడ గంటల కొద్ది అధికారుల కోసం వేచి ఉండాలంటే సమయం వృథా అవుతుంది. విసుగు పుట్టడమే కాకుండా ఒక రోజంతా సమయం వృథా అవుతుంది. దీంతో కేంద్ర ప్రభుత్వం డిజిటల్ ఇండియా కార్యక్రమాన్ని ప్రారంభించింది. అందులో భాగంగా ఉమాంగ్ యాప్‌ను లాంచ్ చేసింది. దీని ద్వారా పౌరులు సలభంగా సేవలు పొందవచ్చు. ఉమాంగ్ అంటే యూనిఫైట్ మొబైల్ అప్లికేషన్ ఫర్ న్యూ ఏజ్ గవర్నెన్స్ అని అర్థం. పలు ప్రభుత్వ శాఖల సేవలు ఇందులో ఒకేచోట లభిస్తాయి. గ్యాస్ బుకింగ్, పీఎఫ్, ఆధార్, డ్రైవింగ్ లైసెన్స్, రేషన్ కార్డు లాంటి అన్నీ సేవలు ఇక్కడ పొందవచ్చు. ఒక్కో సేవలకు ఒక్కో వెబ్ సైట్ ఓపెన్ చేయాల్సిన అవసరం లేకుండా ఈ యాప్‌లో అన్నీ ఒకేచోట లభిస్తాయి.

**2017లో ప్రారంభం**

2017లో ఉమాంగ్ యాప్‌ను ప్రారంభించారు. గత తొమ్మిదేళ్లుగా ఈ యాప్ వృద్ధి సాధిస్తోంది. 2017లో కేవలం 166 సేవలతో ప్రారంభించగా.. ఇప్పుడు ఏకంగా 15 రెట్లు పెరిగింది. దీంతో యాప్ ఉపయోగించేవారు కూడా ఎక్కువయ్యారు. రోజువారీ అవసరాల కోసం ఈ డిజిటల్ ఫ్లాట్ ఫామ్ వైపు ప్రజలు మొగ్గు చూపుతున్నారు. ఈ యాప్ ప్రాంతీయ భాషల్లో కూడా అందుబాటులో ఉంది. దీంతో గ్రామీణ ప్రాంతాల ప్రజలు కూడా సులువుగా యాప్‌ను ఉపయోగించవచ్చు. ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లాల్సిన పని తప్పడం వల్ల సమయం, ప్రయాణ ఖర్చులు కూడా ఆదా అవుతాయి. అలాగే మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా ప్రభుత్వ సేవలను పొందవచ్చు. ప్రభుత్వ పథకాలకు దరఖాస్తు చేసుకోవడం దగ్గర నుంచి అన్నీ సేవలు ఇందులో ఉన్నాయి. కోట్లాది మంది మొబైల్స్‌లో యాప్ ఉండగా.. రోజు లక్షలాది మంది యాక్సెస్ చేస్తున్నారు. నిమిషాల్లోనే యాప్ సాయంతో ప్రభుత్వ సేవలు పొందుతున్నారు.

## వినియోగదారులకు షాక్..

### - ఆ ఫీజు పెంచేసిన జొమాటో..




పశ్చిమాసియాలో జరుగుతున్న ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో చమురు ధరలు భగ్గుమంటున్నాయి. ఈ నేపథ్యంలో ప్రముఖ ఫుడ్ డెలివరీ యాప్ జొమాటో వినియోగదారులకు షాక్ ఇచ్చింది. ప్లాట్‌ఫామ్ ఫీజును జొమాటో పెంచేసింది. కంపెనీ యాప్‌లో అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం వినియోగదారులు ఒక్కో ఆర్డర్‌కు ఇక నుంచి రూ.2.40 అదనంగా చెల్లించాల్సి ఉంటుంది. దీంతో ఇప్పటికే వసూలు చేస్తున్న ఫీజు రూ.12.50 నుంచి 14.90కి పెరిగింది. జొమాటో, దాని పోటీ సంస్థ స్విగ్గీ ఒకే తరహాలో ధరల ట్రెండ్‌ను అనుసరిస్తుంటాయి. అన్ని పన్నులు కలుపుకొని ప్రస్తుతం స్విగ్గీ వసూలు చేస్తున్న ప్లాట్‌ఫామ్ ఫీజు రూ.14.99గా ఉంది. యుద్ధం కారణంగా పెరుగుతున్న ఇంధన ధరలు డెలివరీ కార్యకలాపాలపై ప్రభావం చూపుతున్నాయి. ఈ ఫీజు పెంపునకు అది ఓ కారణంగా చెప్పుకోవచ్చు.

## విమాన టికెట్ రద్దుపై కొత్త రూల్స్



డిజిసిఎ (డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్) టికెట్ రద్దు, మార్పులపై కొత్త నిబంధనలు జారీ చేసింది. బుకింగ్ చేసిన 48 గంటలలోపు రద్దు చేస్తే అదనపు రుసుము ఉండదు. అయితే ప్రయాణ తేదీకి కనీసం 7 రోజుల ముందు టికెట్ బుక్ చేసి ఉండాలి. 14 పని దినాల్లోపు మొత్తాన్ని తిరిగి చెల్లించాలి. వైద్య అత్యవసర పరిస్థితుల్లో పూర్తి వాపసు లేదా క్రెడిట్ సదుపాయం కల్పించాలి. నిబంధనలు ఉల్లంఘిస్తే విమానయాన సంస్థలపై చర్యలు తీసుకుంటామని డిజిసిఎ స్పష్టం చేసింది.

# ఆ హీరో నాకు చాలా స్పెషల్..



ప్రముఖ నటి అనుష్క శెట్టి తన కెరీర్ ప్రారంభ దశ, సినీ రంగ ప్రవేశం వెనుక ఉన్న అనుభవాలను వెల్లడించారు. సినిమా రంగంలో తన తొలి అవకాశం పూరి జగన్నాథ్ గారి ద్వారా వచ్చిందని, అయితే తనకు అండగా నిలిచి, నమ్మకంతో అవకాశం ఇచ్చిన నాగార్జున తనకు ఎప్పటికీ వెరీ స్పెషల్ అని అనుష్క భావోద్వేగంగా తెలిపారు. అనుష్క శెట్టి తన యోగా గురువు భరత్ ద్వారా, అలాగే దర్శకుడు ఇ. నివాస్ భార్య ద్వారా పూరి జగన్నాథ్‌ను కలవమని సలహా పొందారు.అయితే, సినిమా గురించి ఎటువంటి అవగాహన లేకపోవడం, తన సిగ్గు స్వభావం కారణంగా పూరి జగన్నాథ్‌ను కలవడానికి మొదట వెనుకాడారు. తాను అబద్ధం చెప్పి కాల్ చేయకుండా తప్పించుకున్నానని ఆమె గుర్తు చేసుకున్నారు. చివరికి, స్నేహితుల ప్రోద్బలంతో పూరి జగన్నాథ్‌ను కలిసినప్పుడు, తన వద్ద పోర్ట్‌ఫోలియో లేదని, కేవలం ఒక పాస్‌పోర్ట్ సైజు ఫోటో మాత్రమే ఇచ్చానని ఆమె వివరించారు. పూరి జగన్నాథ్ ఆ ఫోటోను చూసి, తనను చూసి చిరునవ్వి, "కాల్ చేస్తాను" అని చెప్పి వెళ్లారని అనుష్క తెలిపారు.తర్వాతి రోజు హైదరాబాద్ వచ్చి ఆడిషన్ ఇవ్వమని పిలిచారు. అయితే తనకు యోగా క్లాసులు ఉన్నందున, వెంటనే రాలేక శుక్రవారం వస్తానని చెప్పడంతో, అది దురహంకారంగా భావిస్తారేమోనని ఒక స్నేహితురాలు సూచించారు. ఇది తనకు తెలియదని, తన బాధ్యతగా మాత్రమే భావించానని అనుష్క అన్నారు. గురువారం సాయంత్రం మళ్లీ పూరి జగన్నాథ్ ఫోన్ చేసి, క్లాసులు అయిపోయాక రమ్మనడంతో తాను హైదరాబాద్‌కు బయలుదేరారు.హైదరాబాద్‌లో మాస్ సినిమా షూటింగ్ జరుగుతున్న సెట్‌లో నాగార్జున సమక్షంలో ఆడిషన్ జరిగింది. పర్మీత్ ఠాకూర్‌తో పాటు అనుష్క కూడా ఆడిషన్‌కు వచ్చారు. మేకప్ టెస్ట్ సమయంలో మేకప్ ఆర్టిస్ట్ "మస్కారా పెట్టనా? షాడో పెట్టనా?" అని అడిగితే, "ఏదైనా చేయండి" అని బదులిచ్చానని అనుష్క నవ్వారు. ఫోటోషూట్ సమయంలో సంగీతం, ఫ్యాన్ పెట్టుకుని చాలా అందంగా పోజులిచ్చిన పర్మీత్ ఠాకూర్‌ను చూసి, తనకు ఏడుపు వచ్చిందని, "నా వల్ల ఇది కాదు" అని వెళ్ళిపోదామని అనుకున్నానని అనుష్క వివరించారు. నాగార్జున తీసుకున్న ఆ నిర్ణయం తన జీవితాన్ని మార్చిందని, ఆయన ఒక గాడ్ ఫాదర్ అని, ఆయన చొరవ లేకపోతే తాను ఈ రోజు ఈ స్థాయిలో ఉండేదాన్ని కాదని అనుష్క కృతజ్ఞతలు తెలిపారు. పూరి జగన్నాథ్, నాగార్జున, సుప్రియ, అన్నపూర్ణ స్టూడియోస్ బృందం అంతా ఒక చిన్న పిల్లవాడికి చేయి పట్టుకుని అన్నీ నేర్పించినట్టుగా తనకు మార్గనిర్దేశం చేశారని ఆమె అన్నారు. నాగార్జున కూడా యోగా చేస్తారని, ఆయనకు అప్పుడప్పుడు స్ట్రెచింగ్స్‌లో సహాయపడేదాన్నని, అమల కూడా యోగా చేస్తారని అనుష్క పంచుకున్నారు. 2004 డిసెంబర్‌లో హైదరాబాద్ వచ్చి, సినిమా వాతావరణానికి అలవాటు పడేందుకు అక్కడే ఉండిపోయానని, డాన్స్ టీచర్ వద్ద శిక్షణ తీసుకుంటూ, అయేషా టాకియా షూటింగ్‌కు అసిస్టెంట్‌గా వ్యవహరించానని తెలిపారు.

# టాలీవుడ్‌లో అతనంటే చాలా ఇష్టం..



అనసూయ భరధ్వాజ్.. ఈ పేరు రెగ్యులర్‌గా వార్తల్లో వినిపిస్తూనే ఉంటుంది. ఈ అందాల భామకు ఉన్న క్రేజ్ గురించి, ఫ్యాన్ ఫాలోయింగ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. స్టార్ హీరోయిన్స్ కు ఏమాత్రం తగ్గకుండా ఈ ముద్దుగుమ్మ ఫ్యాన్ బేస్ ఉంది. అనసూయ భరధ్వాజ్.. ఈ పేరు రెగ్యులర్‌గా వార్తల్లో వినిపిస్తూనే ఉంటుంది. ఈ అందాల భామకు ఉన్న క్రేజ్ గురించి, ఫ్యాన్ ఫాలోయింగ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. స్టార్ హీరోయిన్స్ కు ఏమాత్రం తగ్గకుండా ఈ ముద్దుగుమ్మ ఫ్యాన్ బేస్ ఉంది.యాంకర్‌గా మంచి క్రేజ్ తెచ్చుకున్న అనసూయ. ఆ తర్వాత సినిమాల్లో నటిస్తూ ఆకట్టుకుంది. జబర్దస్త్ ద్వారా అనసూయ బాగా పాపులర్ అయ్యింది. ఈ కామెడీ షోలో తన యాంకరింగ్‌తో పాటు అందాలతోనూ ఆకట్టుకుంది ఈ చిన్నది. ఇక సినిమాల్లోనూ కీలక పాత్రల్లో నటిస్తూ మెప్పిస్తుంది ఈ బ్యూటీ. అలాగే పలు టీవీ షోలతోనూ బిజీగా ఉంది అనసూయ.ఇక సోషల్ మీడియాలోనూ అనసూయ చాలా యాక్టివ్ గా ఉంటుంది. తన గ్లామరస్ ఫొటోలతో పాటు తనపై ట్రోల్ చేసే వారికి కౌంటర్లు ఇస్తూ ఉంటుంది. గతంలో అనసూయ చేసిన కామెంట్స్ ఇప్పుడు మరోసారి వైరల్ గా మారింది. అనసూయ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. తన అభిమాన హీరో గురించి మాట్లాడింది. అలాగే తన లవ్ రిలేషన్ గురించి కూడా చెప్పింది.తన జీవితంలో ప్రేమ గురించి మాట్లాడుతూ.. తన లైఫ్ లో ఒకే ఒక్క బాయ్ ఫెండ్ ఉన్నాడు అతన్నే నేను పెళ్లి చేసుకున్నా అని తెలిపింది అనసూయ. ఒక వేళ పెళ్ళికాకుండా ఉంటే ఏ హీరోతో డేటింగ్ చేస్తారు అని అడగ్గన్నే ఏమాత్రం తడబడకుండా రామ్ చరణ్ పేరు చెప్పేసింది.తనకు చరణ్ అంటే చాలా ఇష్టమని.. ఒకవేళ పెళ్లి కాకుండా ఉంటే చరణ్ తో డేటింగ్ చేస్తా అని అనసూయ తెలిపారు. రామ్ చరణ్ నటించిన రంగస్థలం సినిమాలో అనసూయ రంగమ్మత్తగా నటించి మెప్పించింది. ఇక ఇప్పుడు చరణ్ గురించి అనసూయ చేసిన కామెంట్స్ ఇప్పుడు మరోసారి వైరల్ గా మారాయి

# ఐపీఎల్ వండర్ కిడ్ వైభవ్



**మన ప్రజాగళం న్యూస్ :** క్రికెట్ ప్రపంచంలో సంచలనం సృష్టిస్తున్న బుడతడు, వైభవ్ సూర్యవంశీ మరో మైలురాయిని చేరుకోబోతున్నాడు. ఐపీఎల్ 2026 సీజన్ ప్రారంభానికి సరిగ్గా ఒక్క రోజు ముందు, అంటే మార్చి 27న వైభవ్ తన 15వ పుట్టినరోజును జరుపుకోబోతున్నాడు. గతేడాది 14 ఏళ్ల వయసులోనే ఐపీఎల్‌లోకి ఎంట్రీ ఇచ్చి అందరినీ ఆశ్చర్యపరిచిన ఈ బీహార్ కుర్రాడు, ఇప్పుడు 15వ ఏట అడుగుపెడుతూ మరింత జోరు చూపించడానికి సిద్ధమయ్యాడు. ఐపీఎల్ 2026 ప్రారంభ వేడుకలకు ముందే వైభవ్ బర్త్‌డే హంగామా మొదలుకాబోతోంది.ఐపీఎల్ 2026లో రాజస్థాన్ రాయల్స్ తన మొదటి మ్యాచ్‌ను మార్చి 30న చెన్నై సూపర్ కింగ్స్‌తో ఆడనుంది. ఈ పోరు గౌహతిలోని బర్సాపరా స్టేడియంలో జరగనుంది. రాజస్థాన్ రాయల్స్‌కు ఇది రెండో హోమ్ గ్రౌండ్ కావడంతో జట్టు సభ్యులందరూ ఇప్పటికే అక్కడికి చేరుకున్నారు. వైభవ్ సూర్యవంశీ కూడా టీమ్‌తోనే ఉన్నాడు. దీంతో తన 15వ పుట్టినరోజు వేడుకలు తన జట్టు కెప్టెన్ రియాన్ పరాగ్ సొంత ఊరైన గౌహతిలోనే జరగనున్నాయి. వరుసగా రెండో ఏడాది వైభవ్ తన పుట్టినరోజును ఐపీఎల్ ఫ్రాంచైజీతో జరుపుకోవడం విశేషం. గతేడాది 14వ పుట్టినరోజును జరుపుకున్న తర్వాతే అతను ఐపీఎల్ బరిలోకి దిగాడు.ఐపీఎల్ 2025 సీజన్‌లో వైభవ్ సూర్యవంశీ తన బ్యాటింగ్‌తో ప్రపంచాన్ని మెప్పించాడు. రాజస్థాన్ రాయల్స్ తరపున 7 మ్యాచ్‌లు ఆడిన వైభవ్, ఏకంగా 252 పరుగులు చేశాడు. అతని స్ట్రైక్ రేట్ 200 కంటే ఎక్కువగా ఉండటం విశేషం.

కేవలం 14 ఏళ్ల వయసులో 35 బంతుల్లోనే సెంచరీ బాది, మురళీ విజయ్ వంటి దిగ్గజాల రికార్డులను సమం చేశాడు. అప్పట్లో వైభవ్ బ్యాటింగ్ చూసిన దిగ్గజ క్రికెటర్లు సైతం షాక్ అయ్యారు. 14 ఏళ్లకే అంత పవర్ హిట్టింగ్ చేయడం మామూలు విషయం కాదని ప్రశంసలు కురిపించారు.15వ పుట్టినరోజు సందర్భంగా వైభవ్ తన లక్ష్యాలను వెల్లడించాడు. ఈసారి రాజస్థాన్ రాయల్స్‌కు ఐపీఎల్ టైటిల్ అందించడమే తన ప్రధాన ఉద్దేశమని చెప్పాడు. అంతేకాదు, ఐపీఎల్ చరిత్రలో క్రిస్ గైల్ నెలకొల్పిన 175 పరుగుల రికార్డును బద్దలు కొట్టాలనే బలమైన కోరికను కూడా వైభవ్ తన మనసులో ఉంచుకున్నాడు. తన బ్యాటింగ్ శైలిని మరింత మెరుగుపరుచుకుంటూ, ఈ సీజన్‌లో మరిన్ని రికార్డులను నెలకొల్పడానికి కఠినంగా శ్రమిస్తున్నాడు. మార్చి 30న జరిగే తొలి మ్యాచ్‌లోనే ధోనీ సేనపై అదిరిపోయే ప్రదర్శన చేయాలని వైభవ్ ఉవ్విళ్లూరుతున్నాడు. రాజస్థాన్ రాయల్స్ జట్టులో ప్రస్తుతం వైభవ్ అంటే అందరికీ ఎంతో ఇష్టం. టీమ్ మెంటార్ రాహుల్ ద్రవిడ్ పర్యవేక్షణలో వైభవ్ తన ఆటను మెరుగు పరుచుకుంటున్నాడు. రియాన్ పరాగ్ వంటి యువ కెప్టెన్ తోడుండటంతో వైభవ్ స్వేచ్ఛగా బ్యాటింగ్ చేస్తున్నాడు. బర్త్‌డే వేడుకల అనంతరం వైభవ్ తిరిగి నెట్స్ లో ప్రాక్టీస్ మొదలుపెట్టనున్నాడు. ఒకవైపు ఐపీఎల్ ప్రారంభం, మరోవైపు చిన్నోడి బర్త్‌డే కావడంతో రాజస్థాన్ క్యాంప్‌లో పండగ వాతావరణం నెలకొంది. ఈసారి వైభవ్ తన బ్యాట్‌తో ఏ రకమైన మ్యాజిక్ చేస్తాడో అని అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# బీసీసీఐ కీలక నిర్ణయం..

## - ఐపీఎల్ 2026 ఓపెనింగ్ సెర్మనీ రద్దు..




**మన ప్రజాగళం న్యూస్ :** ఐపీఎల్ 2026 సీజన్ మరికొద్ది గంటల్లో ప్రారంభం కాబోతోంది. మార్చి 28న బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో డిఫెండింగ్ ఛాంపియన్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, సన్‌రైజర్స్ హైదరాబాద్ మధ్య తొలి పోరు జరగనుంది. అయితే, ప్రతి ఏటా అట్టహాసంగా జరిగే ఐపీఎల్ ఓపెనింగ్ సెర్మనీని ఈసారి రద్దు చేస్తున్నట్లు బీసీసీఐ సంచలన నిర్ణయం తీసుకుంది. ఆడంబరాలు, ఆర్భాటాలకు దూరంగా ఈ సీజన్ ప్రారంభం కానుంది. ఐపీఎల్ ప్రారంభోత్సవాన్ని రద్దు చేయడానికి గల కారణాన్ని బీసీసీఐ సెక్రటరీ దేవజీత్ సైకియా వెల్లడించారు. గతేడాది జూన్ 4న ఆర్‌సీబీ విజయోత్సవ వేడుకల సమయంలో చిన్నస్వామి స్టేడియం వెలుపల జరిగిన తొక్కిసలాటలో 11 మంది ప్రాణాలు కోల్పోయారు. ఆ మృతుల పట్ల గౌరవం, వారి కుటుంబాల పట్ల సానుభూతిని ప్రకటిస్తూ.. ఎటువంటి వినోద కార్యక్రమాలు లేకుండా లీగ్‌ను ప్రారంభించాలని బోర్డు నిర్ణయించింది. కేవలం ఆటపైనే దృష్టి సారించి, బాధితుల జ్ఞాపకార్థం ఈ నిర్ణయం తీసుకున్నట్లు మీడియాతో మాట్లాడుతూ ఆయన ధృవీకరించారు.ప్రారంభోత్సవం లేకపోయినా, మే 31న జరిగే ఐపీఎల్ 2026 ఫైనల్ మ్యాచ్ సందర్భంగా గ్రాండ్ క్లోజింగ్ సెర్మనీని నిర్వహించాలని బీసీసీఐ ప్లాన్ చేస్తోంది. ప్రస్తుతానికి కేవలం మొదటి 20 మ్యాచ్‌ల షెడ్యూల్‌ను మాత్రమే ప్రకటించిన బోర్డు, త్వరలోనే పూర్తి షెడ్యూల్‌ను విడుదల చేయనుంది. గతేడాది షారుఖ్ ఖాన్, శ్రేయా ఘోషల్, దిశా పటాని వంటి తారలతో అట్టహాసంగా వేడుకలు జరిగాయి. కానీ ఈసారి ఆ కళ తప్పనుంది. అయితే ఫైనల్ రోజున మాత్రం అంతకు మించి సెలబ్రేషన్స్ ఉంటాయని బోర్డు వర్గాలు చెబుతున్నాయి.శనివారం సాయంత్రం 7:30 గంటలకు ప్రారంభం కానున్న ఆర్‌సీబీ -- ఎస్ఆర్‌హెచ్ మ్యాచ్‌కు వర్షం అంతరాయం కలిగించే అవకాశం ఉంది. వాతావరణ శాఖ అంచనాల ప్రకారం.. మ్యాచ్ సమయంలో 10 నుండి 15 శాతం వర్షం కురిసే అవకాశం ఉంది. గత సీజన్‌లో పంజాబ్ కింగ్స్‌ను ఓడించి తొలిసారి ఐపీఎల్ కప్పు గెలిచిన ఆర్‌సీబీ, ఈసారి డిఫెండింగ్ ఛాంపియన్ హోదాలో బరిలోకి దిగుతోంది. సొంత గడ్డపై తమ పట్టు నిలుపుకోవాలని కోహ్లీ సేన భావిస్తుంటే, ప్యాట్ కమిన్స్ లేని లోటులో ఇషాన్ కిషన్ నాయకత్వంలోని హైదరాబాద్ ఎలా రాణిస్తుందో చూడాలి.